# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 15, ఫిబ్రవరి 2024 — 16 పేజీలు


## పువ్వుకు ఓటేస్తే రాముడికి వేసినట్లే



2లో...




- జూనియర్లపై సీనియర్ల ఆకతాయి వ్యవహారం
- భయపడి ఇంటికి వెళ్లిపోయిన జూనియర్ విద్యార్థులు
- విద్యార్థుల ఫిర్యాదుతో ఎనిమిది మందిపై చర్యలు
- నేడు క్రమశిక్షణ కమిటీ సమావేశం, కొలిక్కి రానున్న ర్యాగింగ్ వ్యవహారం
- కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు వెల్లడి
- కాలేజీలో ఉద్రిక్తత, నలుగురు విద్యార్థులను హాస్టల్ నుంచి సస్పెండ్

2 లో..

### సింగరేణి మెడికల్ కాలేజీలో

# ర్యాగింగ్ కలకలం

గోదావరిఖని, ప్రభాతవార్త: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెంది ఉన్నతమైన విద్యాలయాల్లో ర్యాగింగ్ అనే దుసాంప్రదాయాలు సమసిపోవడం లేదు. సీనియర్లు అనే అహంకారం జూనియర్లు అనే నెపంతో అమాయక విద్యార్థులపై నిరంతరం జరుగుతున్న క్రమంలో భాగంగానే పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) మెడికల్ కళాశాలలో కూడా ఆకతాయి చేష్టలు చోటు చేసుకున్నాయి. ఈ సంఘటన పెద్ద ఎత్తున ప్రచారం జరిగి మరింత ఉద్రిక్తత చోటు చేసుకుంది.

2 లో..

### అందుబాటులో మన ఇసుక వెబ్‌సైట్

# ప్రారంభం



2లో...

- జిల్లాలో ఆరు ఇసుక రీచ్‌లు, వెబ్‌సైట్ ద్వారా బుకింగ్
- భవన నిర్మాణాలు, అక్రమాలను అరికట్టడానికే మన ఇసుక వాహనం
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఇతర అవసరాలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి మన ఇసుక వాహనం వెబ్‌సైట్‌ను ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం వెబ్‌సెట్‌ను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.

## ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

- యువత మత్తు మందులకు బానిసలుగా మారకుండ సహకరించాలి
- ప్రతి మెడికల్ షాప్‌లో సిసి కెమెరాలు, డి ఆడిక్షన్ సెంటర్ పోస్టర్ ఏర్పాటు చేయాలి
- జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : జిల్లాలో మెడికల్ షాపులు, మెడికల్ ఏజన్సీల నిర్వహకులు డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండ మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ హెచ్చరించారు. బుదవారం సిరిసిల్లలో మెడికల్ షాపులు, ఏజన్సీల నిర్వహకులతో ఎస్పీ సమావేశం నిర్వహించారు.

2లో...



## వైద్యుల నిర్లక్ష్యానికి బాలింత మృతి



- శవంతో ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల ఆందోళన
- మా తప్పేమి లేదంటున్న వైద్యులు.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కేసు నమోదు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: జీవితంపై కోటి ఆశలతో.. రెండోవ కాన్పు కోసం ఆసుపత్రికి వచ్చిన ఆ నిండు గర్బవతి.. సిజెరియన్ ఆపరేషన్‌లో వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాన్ని వదిలిపెట్టి పుట్టిన మగబిడ్డని కనురెప్పలు తెరిచి చూడకుండానే కానరాని లోకాలకు వెళ్లిపోయిన బాలింత సంఘటన ఆ కుటుంబ సభ్యులతో పాటు జమ్మికుంట పట్టణంలో బుధవారం ప్రజలను కన్నీరు పెట్టించింది.

# సింగరేణి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

మొదటి పేజి తురువాయి..

**అసలు ఏమి జరిగింది ?**

సింగరేణి మెడికల్ కాలేజీలో సీనియర్ విద్యార్థులు పది మంది, ఇందులో ఇద్దరు బాలికలు ఉన్నారు. వీరందరూ జూనియర్ విద్యార్థులను ఆట పట్టించడానికి వారిపై జోకులు వేస్తూ వారి తల వెంట్రుకలను కత్తిరించడం, అలాగే మీసాలు కూడా కత్తిరించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయంపై సదరు జూనియర్ విద్యార్థుల పోషకులు వచ్చి ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లారు. సంఘటనపై ప్రాథమిక విచారణ జరిపి, అందులో బాలికల తల్లిదండ్రుల అభ్యర్థనల మేరకు ఇద్దరు అమ్మాయిలతోపాటు మరో నలుగురు విద్యార్థులను మినహాయించి నలుగురు విద్యార్థులను కళాశాల హాస్టల్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయం కాలేజీ విద్యార్థులందరికీ తెలియడంతో ర్యాగింగ్‌కు పాల్పడ్డ అందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలు, ధర్నా నిర్వహించారు. దీంతో తిరిగి మరో నలుగురు విద్యార్థులపై కూడా బహిష్కరణ లాంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. అయితే ఈ విషయంలో ఎవరూ కూడా ఇప్పటి వరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. పోలీసు అధికారులకు ఈ విషయం ప్రస్తావనలో ఉన్నప్పటికీ అధికారికంగా దర్యాప్తు చేపట్టలేదు. సదరు మొత్తం వ్యవహారంపై గురువారం కళాశాల క్రమశిక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేయనున్నారు. అన్ని విషయాలు చర్చించి, తగిన చర్యలు తీసుకుంటారని కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు తెలిపారు. అయితే కళాశాలలో ర్యాగింగ్ ఉధంతం జరగడం పట్ల పట్టణంలోని పలు విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారందరినీ శిక్షించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం మీద కళాశాలలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మరో ప్రచారం... అలాగే ఈ సంఘటనపై పలు రకాల ప్రచారాలు జరుగుతున్నాయి. వైద్య కళాశాలలో సీనియర్లు రెచ్చిపోయినట్లుగా, అర్ధరాత్రి జూనియర్ల హాస్టల్ రూమ్‌లలోకి చొరబడి వేధింపులకు గురి చేసినట్లుగా, ఇద్దరు విద్యార్థుల వెంట్రుకలు తొలగించినట్లు, దీంతో భయాందోళనకు గురైన ఆ విద్యార్థులు తెల్లారి ఇంటికి వెళ్లిపోయినట్లు ప్రచారం జరుగుతుంది. సోమవారం రాత్రి జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో సీనియర్ల ఆగడాలకు కల్లెం వేసేందుకు జూనియర్ విద్యార్థులు మంగళవారం కాలేజీలో ఆందోళన చేపట్టారని ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఛాంబర్ ముందు బైఠాయించినట్లు, అయితే ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయలేదని ప్రచారం జరుగుతుంది.

**మరో రకంగా జరుగుతున్న ప్రచారం ఏంటంటే...** మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతూ కాలేజీ అనుబంధంగా ఉన్న హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు విద్యార్థుల గదుల్లోకి సోమవారం సీనియర్లు మూకుమ్మడిగా చొరబడ్డారని, జూనియర్లను ప్రశ్నలతో వేధిస్తూ జుట్టు అంతలా ఎందుకు పెంచారని నిలదీసినట్లుగా ప్రచారం జరుగుతుంది. అంతేగాకుండా ట్రిమ్మర్లతో ఆ జూనియర్ల వెంట్రుకలను తొలగించారని, వారితోపాటు మరో ముగ్గురు విద్యార్థులను కూడా ర్యాగింగ్ చేసినట్లు చెప్పుకుంటున్నారు. ర్యాగింగ్‌కు గురైన బాధిత జూనియర్ విద్యార్థులు ఈ విషయాన్ని ఫోన్‌లో వారి తల్లిదండ్రులకు వివరించి, ఉదయాన్నే ఇంటికి వెళ్లిపోయినట్లు చెప్పుకుంటున్నారు. దీంతో జూనియర్లంతా కలిసి కళాశాల ఆవరణలో ఆందోళన చేపట్టారని, ర్యాగింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. విషయం తెలిసి కాలేజీకి వెళ్లిన గోదావరిఖని పోలీసులు ర్యాగింగ్ ఘటనపై జూనియర్లను విచారించినట్లు, దీనిపై తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలుపుతున్నట్లు చెప్పుకుంటున్నారు. ర్యాగింగ్ విషయంలో పలు విధాలుగా మాటలు వినబడుతున్నప్పటికీ జూనియర్ల పట్ల సీనియర్లు ర్యాగింగ్ పేరుతో ఆకతాయి చేష్టలకు పాల్పడ్డట్లు స్పష్టమవుతుంది. ఈ విషయంపై నేడు క్రమశిక్షణ కమిటీ సమావేశం నిర్వహిస్తామని, ఇప్పటికే ఈ సంఘటనలో ఎనిమిది మందిని సస్పెండ్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు స్పష్ట చేశారు.

# వైద్యుల నిర్లక్ష్యానికి బాలింత మృతి

మొదటి పేజి తురువాయి..

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన. జొంగోని మానస (మౌనిక) (24) గర్భవతి మొదటి నెల నుండి 7వ నెల వరకు హైద్రాబాద్‌లో వైద్య చికిత్సలు పొంది 8వ నెల పడగానే.. గత రెండు నెలలుగా జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ ఆసుపత్రిలో డాక్టర్ రాణి వద్ద వైద్య చికిత్సలు పొందుతున్నది. నెలలు నిండడంతో ఈ నెల 12వ తేదిన మానస ఆసుపత్రిలో ఆడ్మిట్ అయింది. 13వ తేదిన ఉదయం 8గంటల ప్రాంతంలో డాక్టర్ రాము, డాక్టర్ రాణి, డాక్టర్ సుధాకర్‌ల పర్యవేక్షణలో సిజెరియన్ ఆపరేషన్ చేయగా, పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ మత్తులోనే ఉన్న బాలింత మానస కళ్లు తెరిచి ఆ బిడ్డను చూడలేదు. ఆపరేషన్ చేసి గంటలు గడస్తున్న మానసకు బిపి, పల్స్ రేట్స్ తగ్గిపోవడంతో వైద్యులు వాటికి సంబంధించిన చికిత్సలను ఎప్పటికప్పుడు అందిస్తుపోయారు. అయినప్పటికి ఎలాంటి ఫలితాలు లేకపోవడంతో మానస భర్త శ్రీకాంత్‌కు, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్లు పరిస్థితిని వివరించారు. ఉన్న పలంగా సాయంత్రం అంబులెన్స్‌లో హన్మకొండలోని అజరా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మానసకు గుండెకు సంబంధించిన ఈసిజి, 2డి ఎకో వైద్య పరీక్షలు నిర్వహించడంతో మానసకు గుండెకు సరఫరా చేసే రక్తనాళాలు 1-2 బ్లాక్ అయిపోయినట్లు వైద్యులు నిర్ధారించినట్లు, వైద్య పరీక్షలలో వెల్లడైనట్లు వైద్యులు తెలిపారిన కుటుంబీకులు విలేకరులకు తెలిపారు. ఆ వెంటనే అంబులెన్స్‌లో అదే రోజు రాత్రి 10గంటల ప్రాంతంలో హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలోనే బాలింత మానస మృతి చెందినట్లు భర్త శ్రీకాంత్, కుటుంబీకులు తెలిపారు. తిరిగి హన్మకొండ ఆసుపత్రికి వచ్చిన కుటుంబీకులకు అక్కడి వైద్యులు ఆపరేషన్ సమయంలో మోతాదుకు మించి మత్తుమందు ఇవ్వడం వల్లనే మృతి చెందినట్లు మృతురాలు మానస కుటుంబీకులు విలేకరులకు తెలిపారు. 14వ తేది అర్ధరాత్రి 1గంట ప్రాంతంలో మానస మృతదేహాన్ని జమ్మికుంట శ్రీరామ ఆసుపత్రికి తీసుకువచ్చి ఆసుపత్రి వరండాలో శవాన్ని వేసి, మానస కుటుంబీకులు, శ్రీరాములపేట గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గంటలు గడుస్తున్న చర్చలు కొనసాగుతున్న కొలిక్కిరాకపోవడంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతురాలి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కుటుంబీకులు, గ్రామస్తులు డిమాండ్ చేసారు. మానస మృతికి తమ వైద్యంలో ఎలాంటి లోపం లేదని, తాము బాధ్యులం కాదంటూ డాక్టర్ రాము, డాక్టర్ రాణిలు చెప్పడంతో ఆందోళన మరింత తీవ్రతరం అయింది. ఆసుపత్రిలో న్యూసెన్స్ చేస్తున్నారంటూ, బెదిరింపులకు గురిచేస్తున్నారంటూ డాక్టర్ రాము, డాక్టర్ రాణిలు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ విషయం తెలుసుకున్న మృతురాలు మానస భర్త శ్రీకాంత్, కుటుంబీకులు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయడంతో ఆసుపత్రి నుండి మానస మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జమ్మికుంట తహసిల్దార్ రజిని ఆధ్వర్యంలో శవ పంచానామా నిర్వహించి, పోస్టుమార్టంకు తరలించారు. మానస భర్త ఇచ్చిన ఫిర్యాదుపై జమ్మికుంట ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

**వైద్యులు డాక్టర్ రాము, డాక్టర్ రాణిల వివరణ..** ఆసుపత్రిలో డెలివరి కోసం జొంగోని మానస ఈ నెల 12వ తేదిన అడ్మిట్ అయిందని, 13వ తేది ఉదయం సిజెరియన్ ఆపరేషన్ చేయడం జరిగిందని, మానస ఆరోగ్యంగానే ఉందని, కొన్ని గంటల తర్వాత మానస శరీరంలో బిపి, పల్స్ రేట్స్ తగ్గుదల కనిపించడంతో దానికి సంబంధించిన వైద్యాన్ని అందించడం జరిగిందని, అయినప్పటికి ఫలితం లేకపోవడంతో గుండెకు సంబంధించిన ఏదైన లోపం ఉంటే ఇలా జరుగుతుందన్న అనుమానంతో మానసను హన్మకొండ ఆసుపత్రికి తీసుకెళ్లవల్సిందిగా మానస కుటుంబీకులకు తెలిపినట్లు వైద్యులు తెలిపారు. ఆమె మృతికి మాకు ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు మేము అందించిన వైద్యంలో ఏ లోపం లేదని, వైద్య పరంగా ఏదైన తప్పిదం మావల్ల జరిగితే మేము దేనికైన సిద్ధం అన్నారు. పోలీస్ స్టేషన్‌లో తాము ఇచ్చిన ఫిర్యాదుకు అక్కడ కేసు నమోదు చేయకపోవడం తమను బాధపెట్టిందని డాక్టర్ రాము అన్నారు.

# ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండ అందరు సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ బారిన పడుతున్న పరిస్థితులలో గంజాయిపై జిల్లాలో వరుసగా దాడులు నిర్వహిస్తూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రతి మెడికల్ షాప్ ముందు బాగంలో సిసి కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేసుకోవాలని జిల్లాలో ఏర్పాటు చేసిన డి ఆడిక్షన్ సెంటర్‌కి సంబంబందిచిన పోస్టర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు మెడికల్ షాప్‌ల యజమానులు కూడ సహకరించాలన్నారు. యువత సిథటిక్ డ్రగ్స్ వైపుకు ఆకర్షిలవతున్న నేపథ్యంలో మెడికల్ షాపుల నిర్వాహకులు తరచుగా మత్తు మందుల కోసం వచ్చే వారి సమాచారం పోలీస్‌లకు అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అదే సమయంలో మెడికల్ షాపుల నిర్వాహకులకు రక్షణ కల్పించే విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మత్తు మందుల కారణంగా యువత నిర్వీర్యం అయి దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని మంచి సమాజ నిర్మాణం, దేశ నిర్మాణంలో కీలకమైన యువత భవిష్యత్తు మత్తు మందుల బారిన పడకుండ కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండ మత్తు కలిగించే మందులు ఎలాంటి పరిస్థితుల్లో విక్రయించవద్దని నిబంధనలకు విరుద్ధంగా ఎవరు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిబందనలు ఉల్లంఘించి గడువు ముగిసినా, తక్కువ క్వాలిటీ, నకిలీ మత్తు మందులకు సంబందించినవి విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండ మత్తును కలిగించే టాబ్లెట్స్ ఎక్కువ మోతాదులో విక్రయిస్తే జైలు శిక్షలు తప్పవన్నారు. డ్రగ్స్ కేసులు కఠినంగా ఉంటాయని జైలుకు వెళితే బెయిల్ సైతం రాకుండ వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ భవాణి, సిరిసిల్ల పట్టణ సిఐ రఘుపతి, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు కొత్తపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోడ రవి, కోశాదికారి శ్రీనివాస్ మెడికల్ షాపులు, ఏజన్సీల యజమానులు పాల్గొన్నారు.

# పువ్వుకు ఓటేస్తే రాముడికి వేసినట్లే

మొదటి పేజి తురువాయి..

**మన కళ నెరవేర్చిన మోదీని మళ్లీ ప్రధానిని చేద్దాం**

**నన్ను గెలికితే బిఆర్ఎస్ అంతు చూస్తా**

**ప్రజాహిత యాత్రలో ఎంపీ బండి సంజయ్ కుమార్**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పువ్వుకు ఓటేస్తే రాముడికి వేసినట్లేనని మన కల నెరవేర్చిన మోదీనా మళ్లీ ప్రధానిని చేద్దామని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని లింగన్నపేట గ్రామంలో ప్రజాహిత యాత్ర నిర్వహించారు. దారిపొడువున యాత్రకు బిజెపి నాయకులు ప్రజలు నిరాజనం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నన్ను గెలికితే బీఆర్ఎస్ అంతు చుస్తానని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు గచ్చిబౌలిలో రూ. 5 వందల కోట్ల విలువ చేసే భూదాన్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ భాగోతం చిట్టా తనవంద ఉందన్నారు. బోయిన్‌పల్లి నర్సింగాపూర్‌లో 20 ఎకరాల సింగిల్ బిట్, లోటస్ పాండ్ దగ్గరున్న విశాలమైన ఇంట్లో జరిగే దందాల గూర్చి అంత తెలుసన్నారు. బీఆర్ఎస్ నేతపై నిప్పులు చెరిగారు. సబ్ కాంట్రాక్ట్ సంస్థ నిర్వాహకంవల్లే మేడిగడ్డ కూలే పరిస్థితి ఉందని, విజిలెన్స్ నివేధిక ఇచ్చినట్లు ఆ సబ్ కాంట్రాక్ట్ సంస్థ ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం బయల పెట్టాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లాకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిచ్చినట్లు తెలిపారు. అబద్దాలు, మోసాలు చేయడంలో కెటిఆర్ అయ్యను మించిపోయారని ఎద్దెవ చేశారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. సిరిసిల్ల జిల్లాకు రూ. 1408 కోట్ల 6లక్షల నిధులను కేంద్రం ఖర్చు చేసిందని పేర్కొన్నారు. సిరిసిల్ల అసెంబ్లీకి సంబంధించి ఏయే పనులకు కేంద్రం నిధులిచ్చిందో వివరాలను వెల్లడించారు. ఇవన్ని వాస్తవాలు కాదని చెప్పే దమ్ముందాని ప్రశ్నించారు. ఇన్ని నిధులు కేటాయించిన సిగ్గు లేకుండా కేంద్రం తెలంగాణకు నయాపైసా ఇయ్యలేదని బీఆర్ఎస్ పార్టీ నేతలు పచ్చి అబద్ధాలాడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ ఒక పిరికిపంద బిజెపి కార్యకర్తలంటే గజగజ వణికిపోతున్నారని, అందుకే ఆయన వస్తే బిజెపి కార్యకర్తలను అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్ర డ్యామ్ సేఫ్టీ బృందం ఎన్నడో సందర్శించిందన్నారు. కాళేశ్వరం కూలిపోయే ప్రమాదముందని చెప్పినా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. బిజెపి గెలుపు ఖాయమని తెలువడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామాలన్నారు. కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో సమాదానం చెప్పాలన్నారు. హిందువుల 5 వందల సంవత్సరాల చిరకాల వాంఛ అయోధ్యలో రామ మందిర నిర్మాణమని, ఆ కళను నెరవేర్చిన నరేంద్రమోదీని మళ్లీ ప్రధానిని చేయాల్సిన అవసరముందన్నారు. అయోధ్యలో రామ మందిరం ఎందుకు కట్టారని వితండ వాదం చేస్తున్న నేతలంతా చరిత్ర తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్రబిజెపి నాయకురాలు రాణి రుద్రామ, మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, నాయకులు కొక్కు దేవేందర్‌యాదవ్, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, పత్తి స్వామిరాజు, రాజుగౌడ్, లక్ష్మణ్, కుశిగుంపుల రవి, కోడె రమేష్, సర్వోత్తమ్, అన్వర్, కృష్ణకాంత్ యాదవ్, సాయబుగారి శ్రీనివాస్‌గౌడ్, విగ్నేష్‌గౌడ్, కిషన్‌రావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అందుబాటులో మన ఇసుక వెబ్‌సైట్ ప్రారంభం

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా వ్యాప్తంగా 6 ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధర్మపురి మండలంలోని రాజారాం, ఆరేపల్లి, కోరుట్ల మండలంలోని పైడి మడుగు, రాయికల్ మండలంలోని ఇటిక్యాల, జగన్నాథ్‌పూర్, మల్లాపూర్ మండలంలోని సాతారం, మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, కథలాపూర్ మండలంలోని తక్కళ్లపెల్లి గ్రామాల్లో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా రూపొందించిన మన ఇసుక వాహనం ఓపెన్ చేసి ఇసుకను బుకింగ్ చేసుకుంటే వారిక దూరాన్ని బట్టి చెల్లింపుల ఆధారంగా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా కూడా ఇసుకను ఆర్డర్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా అక్రమ ఇసుక రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలకు అందుబాటులో వినియోగదారుని హెల్ప్ డెస్క్ నెంబర్లు 040-23120421/ 8333923732/9032299262 కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 11 జిల్లాలో మన ఇసుక వాహనం వెబ్‌సైట్ ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే పారదర్శకంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, జిల్లాలోని నిర్మాణ రంగంలో ఉన్నవారు కానీ, భవన నిర్మాణ యజమానులు, ప్రభుత్వ భవనాల నిర్మాణ యజమానులు, ప్రభుత్వ భవనాల, నిర్మాణాల పనులను ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న పక్షంలో ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు సలహాలు, సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అమలుపరుస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఇసుక రవాణాదారులు, ట్రాక్టర్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సిసిజి డైరెక్టర్ వైయం గోపాలకృష్ణ, జిల్లా పరిషత్ సిఈవో గౌతమ్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్‌రావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈవో రఘువరన్, మైనింగ్ ఏడి విజయ్‌కుమార్, రాథోడ్, జిల్లా పంచాయతీ అదికారి దేవరాజ్, రాయికల్, ధర్మపురి తహశీల్దార్లు ,ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుని అరెస్ట్

## - రిమాండ్‌కు తరలించిన పోలీసులు



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఇటీవల జరిగిన హత్య కేసులో మిస్టరీ వీడింది. హత్య చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకొని బుధవారం రిమాండ్‌కు తరలించారు. హత్యకు సంబంధించి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ నాగేంద్ర చారి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం విషయంలో మృతుడు శ్రీధర్, నిందితుడు బాబు మధ్య పాత గొడవలు ఉన్నాయని చెప్పారు. బాబు అపాచీ వాహనాన్ని శ్రీధర్ తగలబెట్టడంతో ఇద్దరి మధ్య కక్షలు పెరిగాయని అన్నారు. వాహనం తగల బెట్టిన విషయంలో లక్ష రూపాయలు ఇస్తానని మృతుడు శ్రీధర్ ఒప్పుకున్నాడని చెప్పారు. 50వేల రూపాయలు నిందితుడు బాబుకు ఇవ్వగా, మిగతా 50వేల విషయంలో తరుచూ గొడవలు జరిగేవని అన్నారు. కొద్ది రోజులుగా బొంబాయి వెళ్లిన



శ్రీధర్ ఇటీవలే వేములవాడకు రావడంతో విషయం తెలుసుకున్న బాబు మద్యం సేవిస్తామని చెప్పి తీసుకెళ్లి హత్య చేశాడని అన్నారు. మృతి చెందిన శ్రీధర్ నిందితుడు బాబును స్నేహితుల మధ్య హేళనగా మాట్లాడటంతో కక్ష పెంచుకొని అతనని గొంతు కోసి చంపాడని పేర్కొన్నారు. హత్య చేసి తప్పించుకు తిరుగుతున్న పక్కా సమాచారంతో వేములవాడ నంది కమాన్ మధ్య గల శివ పార్వతుల కాలనీలో అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించామని అన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకున్న కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో

# ఘనంగా నేత్రదాత బుచ్చయ్య సంస్మరణ సభ

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం అబ్బిడిపల్లి గ్రామ నివాసి నేత్రదాత జింకిరి బుచ్చయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షులు డాక్టర్ వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి వచ్చిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. నేత్రదానంలో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారులు, కోడండ్లు సదయ్య, ప్రమీల, రవి, స్వరూప, కూతురు, అల్లుడు కోమల సదానందంలకు, అతిథిగా విచ్చేసిన అబ్బిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్ జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. సమాజ హితాన్ని కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్



జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పృథ్వీరాజ్, వాసు అభినందనలు తెలిపారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీపై అవగాహన సదస్సు

## - సిఐ ఆర్.కృష్ణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసు, పెద్దపల్లి పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పైన, రోడ్డు సేఫ్టీపైన బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్‌హెచ్‌ఓ లక్ష్మణ రావు, ఎస్ఐ 2 మల్లేష్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ రోడ్డు భద్రత పాటిస్తే యాక్సిడెంట్లను నిర్మూలించవచ్చని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశం రోడ్డు యాక్సిడెంట్లలో ముందు వరుసలో ఉందని, దానిని అరికట్టడానికి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని, అందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ రావు మాట్లాడుతూ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఇప్పుడున్న విద్యార్థులు వ్యసనాలకు లోనై డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని,



తద్వారా జీవితాన్ని కోల్పోతున్నారని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఎంబిఎ హెచ్‌ఓడి ఆరిఫ్, డిప్లమా ఇన్‌ఛార్జి చొప్పరి వంశీ పాల్గొన్నారు.

# దొంగ తనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్ఐ ప్రేమానందం

**చందుర్తి, ప్రభాతవార్త:** దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ ప్రేమానందం అన్నారు. బుధవారం మండలంలోని మల్యాల గ్రామంలో దొంగతనాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారక్క, వేములవాడ రాజన్నతోపాటు ఇతర జాతరలు జరుగుతున్న నేపథ్యంలో ఇంటిలో విలువైన బంగారు ఆభరణాలు, నగదు, డబ్బులను ఉంచి ఇంటికి తాళం వేయకూడదని అన్నారు. ఈ సందర్భంగా అనుమానితుల ఫోటోలు చూపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మధ్య కాలంలో రాత్రి వేళల్లో జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తున్న ముఠాలు కొన్ని గ్రామాల్లో తిరుగుతున్నాయని, కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. వ్యాపార సముదాయాలతోపాటు ఇళ్లల్లో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామంలో యువకులు రక్షక దళాలు ఏర్పాటు చేసుకొని గస్తీ తిరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విషప్రయోగంతోనే షెడ్డులో 125 నాటుకోళ్ళ మృతి

## - లబోదిబో అంటున్న బాధితురాలు, పథకం ప్రకారమే చేశారు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల లత అను మహిళా రైతు తన స్వంత వ్యవసాయ భూమి వద్ద నాటు కోళ్ళ షెడ్డు వేసుకొని అందులో నాటు కోళ్ళను పెంచుతున్నారు. రోజు వారిలాగే బుధవారం రోజు ఉదయం సమయంలో వెళ్ళి షెడ్డులో చూడగా తాము పెంచుతున్న దాదాపు 125 కోళ్ళ చనిపోయి ఉన్నట్లు గమనించి లబో దిబో అని గుండెలు బాధుకున్నారు. చనిపోయిన కోళ్ళ పరిస్థితి చూస్తే అనుమానంగా ఉన్నదని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విష ప్రయోగం చేసి ఉంటారని భావించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై బండి రాజేష్ సంఘటన స్థలానికి వెళ్ళి కోళ్ళ చనిపోయిన తీరును, కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు వీరమల్ల లత ఫిర్యాధు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దాదాపు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, గుడ్లు పెడుతున్న కోళ్ళ కావడంతో ఎక్కువ నష్టం జరిగిందని ప్రభాతవార్తకు తెలిపారు.



# నేరాలు-దారుణాలు

# మిస్సింగ్ కేసు నమోదు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** అల్లూరులో నివాసముండే కొయ్యడ యుగంధర్ అనే వ్యక్తి ఈ నెల 13వ తారీఖు నుంచి కనబడటం లేదని అతని తండ్రి కొయ్యడ రాజమౌళి గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేవారు. ఈ నెల 12న రాత్రి 10గంటలకు అల్లూరులోని తన ఇంటోల పడుకొని ఉండి, తెల్లవారి 13వ తారీఖు రోజున ఉదయం ఐదు గంటలకు ఇంటిలో కనబడపోయే సరికి ఆచూకీ కోసం బంధువులు, చూట్టూ పక్కల గ్రామాల్లో వెతికి అతని ఆచూకీ తెలియకపోవడంతో అతని తండ్రి రాజమౌళి ఫిర్యాదు చేసినట్లు గోదావరిఖని టూటౌన్ పోలీసులు తెలిపారు. అచూకీ తెలిసిన వారు గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్.ప్రసాద రావుకు 8712656520 లేదా ఎస్ఐ ఫరీద్‌కు 9849658648 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# ఫిబ్రవరి 28లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 28లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలటిపారు. పెద్దపల్లి జిల్లాలోని అవైలబుల్ స్కూల్స్‌కి రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజనంతోపాటు రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలకు గాను విద్యార్థికి 42వేల చొప్పున నాన్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్‌తోపాటు రెండు జతల దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలక గాను ప్రతీ విద్యార్థికి 28వేల చొప్పుల చెల్లించబడుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం పెద్దపల్లిలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ఫిబ్రవరి 28లోగా కార్యాలయంలో అందించాలని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పరామర్శ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో నివాసముండే సీనియర్ న్యాయవాది, వదిన మల్లికార్జున్ స్వామి టెంపుల్ చైర్మన్ మేకల మల్లేశం తల్లి ఇటీవల మరణించింది. బుధవారం హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ చంద్రయ్య, రిటైర్డు జడ్జి పిఎస్ నారాయణ, నాయకులు సీలారపు పర్వతాలు, సత్యనారాయణ రెడ్డితోపాటు పలువురు న్యాయవాదులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి చిత్ర పటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# ముత్తారం ఎంపిడిఓగా లలిత

## - బాధ్యతల స్వీకరణ



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల ఎంపిడిఓగా లలిత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పాలకుర్తి నుంచి ముత్తారం ఎంపిడిఓ బదిలీ చేశారు. ఈ మేరకు ఆమె ముత్తారం మండల ఎంపిడిఓగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా పరిషత్ ఉద్యోగులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీ మాతాలయంలో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ, వినయ్‌శర్మల వైదిక నిర్వాహణలో ప్రధాన కలశపూజ, నవగ్రహపూజ, శ్రీసరస్వతీమాత మూలవిరాట్టుకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం 121మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. వేడుకలకు హాజరైన విద్యార్థులకు పుస్తకపూజ, విజయ కంకణదారణ, పెన్నులు విరతణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని శ్రీసరస వ్తతీ శిశుమందిర్, సాయిజీనియస్, లిటిల్ జీనియస్, నవజ్యోతి, కోరుట్ల పబ్లిక్, ప్రగతి, రైజింగ్, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయగా, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు




విద్యాసామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులతో పాటూ పలు పాఠశాలల నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ మున్సిపల్ పరిధిలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి సమక్షంలో పట్టణ పరిధిలోని 1, 2, 8, 9, 10వార్డులోని అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కౌన్సిలర్ అన్వర్‌బేగం, అంగన్ వాడీలు మిట్టపల్లి పద్మ, దీకొండ ఉమాదేవి, ఉప్పల రమాదేవి, సుమలత, పుష్పలత, రమాదేవి, నిషిత, భాగ్యలక్ష్మీ, పద్మలత, మమతలతో పాటూ ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా అలయంలో ఉదయం నిత్యహోమం, ప్రత్యేక పూజలు చేసి. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేద మంత్రాలతో అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అలయ కమిటి సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమ్మోహన భరితం శతగలార్చన

### 130మంది గాయాకులచే అన్నమయ్య కీర్తనల గానం

### కీర్తనలతో మారుమ్రోగిన శ్రీవేంకటేశ్వర ఆలయం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రీవాంగ్మయి సంగీత శిక్షణాలయం ఆధ్వర్యంలో శతగలార్చన సమ్మోహన భరితంగా జరిగింది. 130మంది గాయకులు ఏకకాలంలో అన్నమయ్య కీర్తనలను శ్రుతి బద్ధంగా అలపించారు. ముందుగా ఉదయం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం నుండి నగర సంకీర్తనతో గాయకులు వెంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. తొలుత కాసేపు త్యాగరాణిస్వామి, అన్నమయ్య కీర్తనలను స్వప్నరాణి, వాంగ్మయి శిక్షణాలయ నిర్వాహకులు స్వాతి అన్నమయ్య కీర్తనలు అలపించారు. ఈ సందర్భంగా భారతీయ శాస్త్రీయ సంగీతంలో కర్ణాటక సంగీతం ఒక శైలి అని కర్ణాటక నిజామాబాద్ ప్రభుత్వ సంగీత పాఠశాల అధ్యాపకురాలు స్వప్నరాణి అన్నారు. సామవేదం నుండి ఉద్భవించింది కర్ణాటక సంగీతం, దక్షిణ భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో కర్ణాటక సంగీతం బహుళ ప్రచారంలో ఉండడంతో పాటూ అనేక మంది సుప్రసిద్ధ పండితులు ఉన్నారన్నారు. శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి రోజురోజుకు పెరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులు కీర్తనలు ఆలాపనలో ఆలయ ప్రాంగణం మారుమ్రోగగా, ఒకే రకమైన సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన గాయకులు భారతీయ వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ తబలా, మృదంగం, వాయిలిన్ వాయిధ్య విధ్యాంసులు శంకర్ సింగ్ చౌహాన్, వీరస్వామి, విశ్వనాథ శాస్త్రి, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, నాయకులు కొత్త సురేష్, తునికి భాస్కర్, ఇందూరి సత్యం, బాలె నర్సయ్య, గిన్నెల శ్రీకాంత్, సంగీత అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎంపిడివో గా శశికళ

పాలకుర్తి, ప్రభాత వార్త:

పాలకుర్తి ఎంపిడివో గా శశికళ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన లలిత బదిలీ కావడంలో మంచిర్యాలలో పనిచేస్తున్న శశికళ పాలకుర్తి ఎంపిడివో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో గా కార్యాలయం సిబ్బంది శశికళను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది షబ్బీర్ పాష తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి బస్సు ప్రారంభం

రాయికల్, ప్రభాతవార్త

గత కొన్ని సంవత్సరాలుగా రాయికల్‌కు రాత్రి బస్సు నిలిచిపోయింది. పట్టణంలో అనేక సంవత్సరాలుగా ప్రజల కాంక్ష రాత్రిపూట ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎన్నో సార్లు విన్నవించుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. గ్రామస్తులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇట్టి విషయాన్ని తీసుకుపోగా అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరువ చూపి రాత్రి వేళ బస్సు సేవలు పునరుద్ధరణ చేశారు. రాయికల్ అంగడి బజార్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొత్తపేట్ బస్సును అలకరించి ముస్తాబు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు మ్యాకల రమేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు తర్వాత రాత్రి ఈ బస్సు 8-45జగిత్యాల నుండి ప్రారంభమై రాయికల్ బస్టాండ్‌లో రాత్రి ఉండి వేకువ జామున తిరిగి జగిత్యాలకు వెళ్తుందని, ఈ బస్సుతో హైదరాబాద్, కరీంనగర్‌కు వెళ్లే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ ద్దండి దివాకర్, కొయ్యాడి మహిపాల్, ఎద్దండి భూమారెడ్డి, బాపురపు నర్సయ్య, మహేందర్‌గౌడ్, రమేష్, ప్రభాకర్, భూమాగౌడ్, రాంరెడ్డి, సుధీర్, షాబిర్, మున్ను తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం

పాలకుర్తి, ప్రభాత వార్త:




పాలకుర్తి మండలంలోని జీడి నగర్ యూనివర్సల్ పాఠశాలలో బుధవారం వసంతి పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పాఠశాల యజమాన్యం నిర్వహించింది. కరస్పాండెంట్ ఇస్మాయిల్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. పలువురు తల్లిదండ్రులు తమ పిల్లల చేత వేదమంత్రాల మధ్య అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.... చదువు వల్లనే జీవితాలు బాగుపడతాయని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లా నుండి బదిలిపై వచ్చిన ఎంపీడివో వి. రామకృష్ణ కోరుట్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం రోజున భాధ్యతలు స్వీకరించారు.

## అవోపా ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వాసవీ కళ్యాణ భవనంలో అవోపా జిల్లా అధ్యక్షుడు రాజేష్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష, కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. అధ్యక్షుడు కోటగిరి మహేష్, కార్యదర్శి బుదు ద్దకూరి శ్రీమన్నారయణ, కోశాధికారి నీలి సంతోష్‌లతో పాటూ కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, జిల్లా అధ్యక్షుడు కొత్త సురేష్, కార్యదర్శి కటుకం రాజేష్, అవోపా అధ్యక్షుడు పబ్బ శ్రీనివాస్, కార్యదర్శి మోటూరి శ్రీనివాస్, కోశాధికారి నవీన్, మీడియా ప్రతినిధి బుడికె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహించ నున్న తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంత చేయాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటాల ద్వారా ఉద్యమాలు నిర్వహించి స్వరాష్ట్రం సాధించిన ఉద్యమకారులతో కలిసి హైదరాబాద్‌లోని హోటల్ సెంట్రల్ కోర్ట్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహి ంచబడుతుందన్నారు. ఈ సమావేశంలో టీపీఎస్‌క్ష జేఏసీ రాష్ట్ర చైర్మెన్ గజ్జెల కాంతం అధ్యక్షతన చేపట్టే ఈ సమావేశానికి ఉద్యమకారులంతా హాజరై విజయవంతం చేయాలన్నారు.

# స్వశక్తి మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లాలోని లక్ష్మీపూర్ గ్రామంలో నాబార్డు వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల తయారీ పైన శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది స్వశక్తి మహిళలకు సర్టిఫికేట్స్,స్టైపెండ్ చెక్స్ ను నాబార్డు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి.మనో హర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి మనోహర్‌రెడ్డి ఆర్థిక అభివృద్ధి చెందాలని సూచించారు. పర్యా వరణానికి జూటు బ్యాగులు మేలు చేస్తాయి అలాగే ప్లాస్టిక్ బ్యాగులను పర్యావరణ కాలుష్యాన్ని పెంచుతాయన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సుధీర్ మాట్లాడుతూ ఈ జ్యూట్ బ్యాగులు మంచి నాణ్యమైన బ్యాగులు వీటిని మన స్వశక్తి సంఘాల ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తామని తెలిపారు. అలాగే మరో ముఖ్య అతిథి లీడ్ బ్యాంకు మేనేజర్ పి.వెంక టొరెడ్డి మాట్లాడుతూ శిక్షణ అనంతరం యూనిట్ నెలకొల్పే మహిళలకు మా యొక్క బ్యాంకు ద్వారా రుణాలను అందించి వారికి పిఎం ఈజిపి సబ్సిడీ రుణా లను కూడా వచ్చేలా చూస్తా మని తెలిపారు. ఈ కార్య క్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ వీరితో పాటు డిఆర్డీవో ఎపిఎం గంగాధర్,సిసి ఎపిఎం



గంగాధర్,,సిసి వీరితో పాటు ఎంపిటిసి సునీతలక్ష్మణ్, మాజీ సర్పంచ్ జాన్ అలాగే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కార్తీక్, సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తెమ్మ,నవ్య,వివో ఏలు రాజ్యలక్ష్మి,బాగ్య మాస్టర్ ట్రైనర్ స్వప్న 30 మంది స్వశక్తి సంఘ సభ్యులు హాజరైనారు.

## బంజారా ఉద్యోగ,ఉపాధ్యాయులకు నేడు ప్రత్యేక ఆకస్మిక సెలవు

### టిజియుయస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రత్యేక ఆకస్మిక సెలవును బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా జిఓఆర్ టి నెంబర్ 252 ద్వారా తేది 15-02-2024 రోజున పాల్గొంటున్న ఉద్యోగ, ఉపాధ్యా యులకు ప్రత్యేక ఆకస్మిక సెలవు ఉపయోగించుకొనుటకు అవకాశం ఇచ్చినదాని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టిజియుయస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేస్తూ ప్రతి బంజారా ఉపాధ్యాయ ఉద్యోగ మిత్రులు అట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జెడ్పి చైర్మన్ దావ వసంతను మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పి సీఈవో



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లాలో నూత నంగా పదవి బాధ్యతలు స్వీక రించిన జెడ్పి సీఈవో గౌతంరెడ్డి, డిఆర్‌డివో సంప త్‌రావు, అడిషనల్ డిఆర్‌డివో మధన్ మోహన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బుధవారం జిల్లాపరిషత్ కార్యాల యంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## కొడిమ్యాల మండల తహాశీల్దార్‌గా రాజమణి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల నూతన తహశీల్దార్‌గా రాజమణి బుధవారం బాధ్య తలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో రమాకాంత్ బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో తహశీల్దార్ రాజమణి బాధ్యతలు స్వీక రించారు.ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వోకు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ,ఆర్ఐ రవి కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొడిమ్యాల ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన ఎనుగొండ స్వరూప



కొడిమ్యాల,ప్రభాతవార్త : కొడిమ్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎనుగొండ స్వరూప బుధవారం విధిలో చేరి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పని చేసిన ఎంపిడివో బదిలీపై వెళ్లడంతో నూతన ఎంపిడివోగా ఏ.స్వరూప బాధ్యతలు స్వీక రించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులం దరికీ అందేలా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా నూతన ఎంపిడివోకు సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

# జగిత్యాల వార్త

## బాధ్యతలు స్వీకరించిన రూరల్ అర్బన్ ఎంపిడివోలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపి డివోగా నీర్ల రమాదేవి బాధ్యతలు స్వీకరించారు.అటు జగిత్యాల అర్బన్ మండల పరిషత్ ఎంపిడివోగా వేముల విజయలక్ష్మి బాధ్యతలు స్వీక రించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివోలకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎంపివో సలీం,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి,టైపిస్టులు మాధవి,రమ్య,ఈజిఎస్ ఆపరేటర్ లక్ష్మణ్,సిబ్బంది భాస్కర్,వెంకటరమణ, ప్రవీణ్, పర్యవేక్షకులు గంగాధర్,కార్యాలయ సిబ్బంది,ఈ పంచాయతీ ఆపరేటర్లు,ఉపాధి హామీ పథకం ఎపివో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన రవీంధర్‌రెడ్డి



వెల్గటూర్,ప్రభాతవార్త : వెల్గటూర్ మండల ఎంపిడివోగా బుధవారం సి.రవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బాధ్య తలు స్వీకరించిన ఆయనను స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో పంచాయతీ రాజ్ ఏఇ, పంచాయతీ కార్యదర్శులు,జూనియర్ అసిస్టెంట్, మండల పరిషత్ సిబ్బంది ఎంపిడివో రవీందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి,అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని,అన్ని శాఖల ఉద్యోగులతో సమన్వయంతో విధులు నిర్వహిస్తానని,ప్రతి ఒక్కరూ తనకు విధులలో సహాయ సహ కారాలు అందించాలన్నారు.ఇప్పటి వరకు వెల్గటూర్ మండల పరిషత్ కార్యా లయంలో ఎంపిడివోగా పనిచేసిన ఆకుల సంజీవరావు కరీంనగర్ రూరల్‌కు బదిలీపై వెళ్లారు.ఈ క్రమంలో ఖాళీ అయిన స్థానంలో సి.రవీందర్‌రెడ్డి ఎంపిడివోగా బుధవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

### శ్రీ సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### చిన్నారులకు అక్షరాభ్యాసం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త : జగిత్యాల అర్బన్ మండల నూకపల్లి గ్రామంలో కొండపై వెలసిన శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో బుధవారం వసంత పంచమి పురస్క రించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సందర్భంగా వసంత



పంచమిని పురస్కరించుకొని ఆలయంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని చిన్నా రులకు అక్షరా భ్యాసాన్ని నిర్వ హించారు. అనంతరం విచ్చేసిన భక్తులు చదువుల తల్లి సరస్వతి అమ్మ వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం భక్తులకు అందజేశారు.ఈ కార్య క్రమంలో ఆలయ నిర్వా హకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా అక్షరాభ్యాసాలు

### - దర్శనానికి పోటెత్తిన భక్తులు

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా అంగరంగ వైభవంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు. కోరిన కోర్కెల కొంగుబంగారంగా నిలుస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయంలో తల్లిదండ్రులు వారి చిన్నపిల్లలకు అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆలయ ప్రధానార్చకులు శ్రీభాష్యం నవ్యకుమార్ వేద పండిత మంత్రోచ్ఛరణ మధ్య అక్షర శ్రీకారం చుట్టి పూజ నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. మానవునిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే అమ్మవారు జ్ఞాన సరస్వతి మాత అని అన్నారు. ఆలయ ప్రధానార్చకులు సింహాచలం జగన్‌మోహనస్వామి భక్తులకు విద్యార్థులకు అర్చన నిర్వహించి అందరికి ఆశీర్వచనాలను అందజేశారు. వసంత పంచమి సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తులతో పోటెత్తింది. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. సుదుర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలను నిర్వహించుకుని అక్షరాభ్యాసాలను చేయించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటి చర్యలు చెపట్టింది. ఈ వసంత పంచమి వేడుకలలో జ్ఞాన సరస్వతి సేవాదళ్, జ్ఞాన సరస్వతి యూవ సేవా దళ్ సభ్యులు వారి సేవలను అందించారు.



# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

*నర్సంపేట, ఫిబ్రవరి 14 నర్సంపేట*

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె జయప్రదం చేయాలని కార్మిక సంఘాలైన బిఆర్టియు, సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ టియు(న్యూ) సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్ కార్యదర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరణా వర్తక సంఘం, ఐరన్ అండ్ హార్డ్వేర్, ఫర్టిలైజర్ తదితర యాజ మాన్యాలకు నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను సవరణలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యతతో తిప్పికొట్టాలని అన్నారు. బుధవారం ఢిల్లీలో జరిగిన రైతులపై దాడిని తీవ్రంగా ఖండి ంచారు.



రైతాంగం పోరాటం చేసిన క్రమంలో గతంలో కేంద్ర రైతాం గానికి అండగా ఉంటామని చెప్పి ఆందోళనల విర మించిన పిదప ఇప్పటివరకు కనీసం మద్దతు ధర కోసం పార్లమెంటులో చట్టం చేయలేదని అందుకు రైతులు ఈ రోజు ఢిల్లీ ముట్టడిస్తే వారిపైన భాష్పవాయు భలాలను ప్రయోగించి లాఠీఛార్జి చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కందికొండ రాజు, నాగులు, జనార్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 549విద్యార్థుల హాజరు

**- 14మంది విద్యార్థుల గైర్హాజరు**

*జనగామ టౌన్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు నాల్గవరోజైన బుధవారం జిల్లా వ్యాప్తంగా మొత్తం 563మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 549మంది హాజరు కాగా, 14మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటల



నుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 129మంది విద్యార్థులు హాజరు కావాల్సి న ఉండగా 126మంది విద్యార్థులు హాజరు కాగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదే విధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యా ర్థులు 307మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 297మంది విద్యార్థులు హాజరుకాగా, 10మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సి న విద్యా ర్థులు 109మంది కాగా, 109మంది విద్యా ర్థులు హాజర య్యారు. ఒకేషనల్ పరీక్షకు 18మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 17మంది హాజరు కాగా, ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసంద ర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐ ఈవో బైరి శ్రీనివాస్, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు దేవరుప్పులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను వారు సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

# లక్ష్య సాధన దిశగా కృషి చేస్తే విజయం తథ్యం

**-చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్‌కుమార్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేస్తే విజయం తథ్యమని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం రోజున జులైవాడ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు వ్యక్తిత్వ వికాసం, రాభోయే పరీక్షలు సన్నద్ధతపై అవగాహన సదస్సు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ప్రధానో పాధ్యాయురాలు ఎల్.రమాదేవి అధ్యక్షతన



జరిగింది. ఈ సందర్భంగా ప్రణీత్‌కుమార్ హాజరై మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువు తల్లి, రెండవ గురువు తండ్రి అని తర్వాత విద్యా సంస్థలో పనిచే అధ్యాపకులేనని అన్నారు. భవిష్యత్‌లో ఎదగాలంటే విద్యార్తి దశ ప్రధాన మని ఆ దశలో ప్రతి విద్యార్థికి స్వే ఉంటుందని అయితే ఆ స్వేచ్ఛ ఇతరులకు ఆటం కంగా ఉండకూడదని, ఉన్నత మైన భావాలతో ఆశయాలతో ఎద గాలని ప్రయోజకులు కావాలని, నాయ కత్వ లక్షనాలు పెంపొంది ంచుకొని సమాజ మితం కోరే వారుగా ఉండా లని నేర్చు కోవాలి, తెలుసుకోవాలి అనే తపన నిరంతరం కొనసాగాలని అప్పుడే విజయం వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎల్‌రమాదేవి, సఖివన్ స్టాఫ్ కేంద్ర లీగల్ అడ్వైజర్ శ్రీదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు స్వర్ణలత, కేస్ వర్కర్ వినీల వార్డెన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలిన ట్రైనీ కానిస్టేబుళ్లు

**-బస్సుముందు జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియా మక ఉత్తర్వులు అందు కునేందుకు బుధ వారం ట్రైనీ కానిస్టేబుళ్లు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి అధి కారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈ



సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభినందనలు తెలియచేసి పచ్చజెండా ఊపి ట్రైనీ కానిస్టేబుళ్ల బస్సులు హైదరాబాద్‌కు తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడంతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందించాలని, విజయ వంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ అడిషనల్ కలెక్టర్లు అశ్వనితానాజీ వాఖాడే, రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్ల, అదనపు డీసీపీ సంజీవ్, ఏసీపీలు సురేంద్ర, అనంతయ్య, ఆర్ఐలు స్పర్జన్, శ్రీధర్‌తోపాటు లైజనింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య సదానందంకు అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్శిటీ కో ఎడ్యుకేసన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఎం.సదానందంకు కాకతీయ యూని వర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అభినందనలు తెలియ చేశారు. ఈకార్యక్రమంలో కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, ఆర్డీ ప్రసాద్ జాయింట్ సెక్రటరీ జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ అనిల్‌కుమార్, సంతోష్, డాక్టర్ కల్పనాదేవి, లక్ష్మీ దయాకర్, మంజుల, భాగ్యలక్ష్మి, రేఖశ్రీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతి కార్మికుల సమ్మె నోటీసు

*గూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

ఈనెల 16న కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న దేశవా ్యప్త సమ్మెలో భాగంగా ఇందులో తాము కూడా భాగస్వాము లమవు తున్నట్లు మండలంలోని పంచాయతి కార్మికులు వెల్లడించారు. ఈమేరకు మండలానికి చెందిన పంచాయతి కార్మి కులు బుధవారం ఎంపిడిఓ వీర స్వామిని కలిసి సమ్మె నోటీసు అంద జేసారు. కేంద్ర ప్రభు త్వం అనుస



రిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన ఒకరోజు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెనేపథ్యంలో తమ సంఘం రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు తాము కూడా ఈ ఒక్కరోజు సమ్మెలో పాల్గొంటున్నట్లు పంచాయతి కార్మికులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ వీరస్వామిని కార్మికులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు మొయినొద్దీన్, వెంకటయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేదొంతి

*దుగ్గొండి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దూలం పద్మ-గోవర్ధన్ దంపతుల కుమారుడు కార్తిక్ మాధురి వివాహం బుదవారం గిర్నిబావి జీబిఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వివాహానికి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మట్ట రాజు, రవి తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని గిర్నిబావి కనిష్క ఫంక్షన్‌హాల్‌లో తోకల నిర్మళ మల్లారెడ్డి దంపతుల కుమార్తె లాస్య-వినోద్‌రెడ్డిల వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన పాండవుల కవిత రమేష్ దంపతుల కూతురు జ్యోతిక- నాగరాజుల వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచన మాచర్ల దేవేందర్‌గౌడ్, పెండెం రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతిని జయప్రదం చేయాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త*

బంజారుల ఆరాద్య దైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహ రాజ్ 285వ జయంతి వేడుకల్లో బంజా రులు అధికంగా పాల్గొని విజయ వంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ



ఎస్టిసెల్ జిల్లా చైర్మన్ బోడ రవి నాయక్ అన్నారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ బంజారుల సంస్కృతి, ఆద్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారులకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి సంత్‌శ్రీ సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. నాడు బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైందని ఈ క్రమంలో బంజార జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహరాజ్ అవతరించారన్నారు. తరతరాలుగా జాతి వివక్షతకు గురవుతూ ఆర్థిక, రాజకీ, సాంఘిక అభివృద్ధిలో వెనుకబడిన లంబాడిలను అభివృద్ధి చేయాల్సి న బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉందన్నారు. సేవాలాల్ మహరాజ్ జీవితం బంజారులకే కాక యావత్ సమాజానికి ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ హరినాయక్, 10వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్, బోడ రమేష్‌నాయక్, హరిలాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలి

– రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కంట్రోల్ రూంలో జిల్లాలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే తీరును అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో సిబ్బందికి విధులు కేటాయించేందుకు వీలుగా అన్ని వివరాలు సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వివరాలు నమోదు చేసే సమయంలో ఏమైనా సందేహాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని వివరాలు నమోదు చేస్తున్న సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ నమోదు ఆదారంగా విధులు కేటాయింపుతో పాటు పోస్టల్ బ్యాలెట్ కూడ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**నమూనా ఈవిఎం, వీవీ ప్యాట్ సందర్శన....**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన నమూనా ఈవిఎం, వీవీ ప్యాట్‌లను అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి కలెక్టర్



అనురాగ్ జయంతి సందర్శించారు. ఈవిఎంలో ఓటు వేసే విదానాన్ని పరిశీలించారు. అనంతరం రిజిస్టర్‌ను తనిఖీ చేసి వివరాలు నమోదు చేస్తున్నారా..లేదా అనే విషయాలను కలెక్టర్ ఆరా తీశారు. ఓటు వేసే విదానం వీవీ ప్యాట్‌లపై అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఒ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, ఈ డిస్ట్రిక్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల అఖిల భారత గ్రామీణ బంద్‌కు సహకరించాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** దేశ వాప్యంగా ఈ నెల 16న అఖిల భారత గ్రామీణ బంద్ కార్మికులందరు సహకరించాలని ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర కమిటి సభ్యుడు దశరథం పిలుపు నిచ్చారు. చంద్రపేట సైజింగ్ దగ్గం నిర్వహించిన సమావేశంలో దశరథం మాట్లాడుతూ దేశంలో ని రైతులు 700 మందికి ప్రాణాలు కొల్పయి సాగించిన పోరాటం తర్వాత మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి మళ్లి అమలులోకి తీసుకవస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేఖ విధినాలను ఎండగడతూ అఖిల భారత గ్రామిణ బందను జయపద్రం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కిషోర్, రాము, సతీష్, మురళి కొమురయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ బీడి సిగార్స్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో బీడి సెంటర్‌లలో సమ్మె నోటిస్**

సిఐటియు బీడి వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ఈ నెల 16 దేశ వ్యాప్యంగా నిర్వహించే అఖిల భారత్ బంద్‌లో పాల్గొనడం జరుగుతుందని నాయకురాలు సూర పద్మ తెలిపారు. కార్మిక రక్షణ చట్టాల పరిరక్షణ కొసం దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. అన్ని విభాగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కాలేజి గ్రౌండ్ నుండి ఆర్‌డివో కార్యలయంలో వరకు ర్యాలీ నిర్వంహించడం జరుగుతుందని బీడి కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి ఎస్సైగా విశిష్ట సేవలందించిన రవిప్రసాద్




**రామగిరి–ప్రభాతవార్త :** మూడు సంవత్సరాల క్రితం రామగిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కటికే రవిప్రసాద్ తన విధి నిర్వాహణలో అంకితభావంతో పనిచేస్తూ రామగిరి మండలంలో విశిష్ట సేవలందించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో బాగంగా జరిగిన బదిలీలలో రామగిరి ఎస్సై గా పనిచేస్తున్న రవిప్రసాద్ ను రామగుండం విఆర్ కు బదిలీ చేశారు.రామగిరి మండలం లో పనిచేసిన సమయంలో నిష్పక్షపాతంగా పనిచేస్తు పలువూరి మన్ననలు పొందారు.గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి గొడవలకు తావులేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా తన సిబ్బందితో కలిసి నిత్యం పర్యవేక్షిస్తూ తన విధులు నిర్వహించి పలువూరు ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు.నూతనంగా ఏర్పడిన రామగిరి మండలంలో మూడు సంవత్సరాలు ఎస్సైగా రవిప్రసాద్ కొనసాగి అందరికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తనవంతు కర్తవ్యం సక్రమంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.రామగిరి ఎస్సైగా పనిచేసిన కటికే రవిప్రసాద్ సేవలు మరువలేనివని రామగిరి ప్రాంత ప్రజలు,ప్రజాప్రతినిదులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# బియ్యం వితరణ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పట్టణంలోని వెంకంపెట కు చెందిన మహ్మద్ మహబూబఖ్ ఖాన్ ఇటివల అనార్యోగంతో మృతి చెందిగా 36వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు కుటుంబాన్ని బుధవారం పరమర్శించారు.అర్ధిక సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ప్రభుత్వం తరుపున వచ్చే సంక్షేమ పథకాలను అందజేయాడానికి కృషి చేస్తానాన్ని అన్నారు. ఈ పరమర్శకార్యక్రమంలో అగ్గి రాములు , గడ్డం వెంకటేశ్, కొక్కుల నర్సయ్య, ఎర్రం మల్లయ్య, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.



# జడ్పి సిఈవో ఉమారాణి బాధ్యతల స్వీకరణ



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి సిఈవోగా ఉమారాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంరతం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందజేసి శుభాకంక్షలు తెలిపారు.అనంతరం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణకు డిపివో వీరబుచ్చయ్య,డిఆర్‌డివో శేషాద్రి మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందజేశారు. వీరి వెంట డిప్యూటి సీఈవో గీత ఉన్నారు.




# సీనియర్ పాత్రికేయునికి దక్కిన అరుదైన గౌరవం

## రిపోర్టర్ జబ్బర్‌ఖాన్ ని సన్మానించిన మాజీ సర్పంచ్ ఎండి మంజూర్



**రామగిరి–ప్రభాతవార్త :** గుండారం గ్రామానికి చెందిన కమాన్‌పూర్ మండల సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్‌ఖాన్ ను సన్మానించిన లొంకకేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్.ఇటీవలె గోదావరిఖని లో డాన్స్ మాస్టర్స్ పులిపాక దేవా,వీర్ల ప్రశాంత్ ఆద్వర్యంలో నిర్వహించిన బిట్‌బిట్ డాన్స్ అకాడమీ వార్షికోత్సవం కార్యక్రమంలో జబ్బర్‌ఖాన్ ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకోని రామగిరి మండలంలోని లొంకకేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్‌ఖాన్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంజూర్ మాట్లాడుతూ జబ్బర్‌ఖాన్ గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ విశిష్ట సేవలు అందించారని అన్నారు.ఈమద్య నూతనంగా నియామకమైన విలేఖరులు జబ్బర్‌ఖాన్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.వారివెంట ఎండి అలీం పాషా,మోయిజ్ పాషా,మతిన్‌ఖాన్,అల్ఫాన్ ఖాన్,నేరెళ్ళ ప్రదీప్ ఉన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ మంత్రి శ్రీధర్‌బాబు

## నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మంజూర్



**రామగిరి–ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కు అభివృద్ది చేసుకుంటూ పోవడమే తప్ప మరొకటి తెలియదని లొంకకేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ అన్నారు.కల్వచర్ల నుండి లొంకకేసారం గ్రామానికి నిత్యం ప్రజలు వెళ్ళే రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ప్రజల సౌకర్యార్ధం కోసం రెండు గ్రామాలకు సంబందించి మరియు లొంకకేసారం లోని సీసీరోడ్లు,డ్రైనేజీల కోసం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయమని రాష్ట్ర ఐటీ,శసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ను కోరగా వెంటనే వారు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసినందుకు తాజామాజీ సర్పంచ్ ఎండి మంజూర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కల్వచర్ల గ్రామానికి 1,75,00,000,లొంకకేసారం గ్రామానికి 28,00,000 రూపాయల నిధులు కేటాయించడంతో అభివృద్దికి మారుపేరు శ్రీధర్‌బాబు అని గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అదనపు పౌర సంబంధాల అధికారిగా శారధ బాధ్యతలు స్వీకరణ





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా అధనపు పౌర సంబంధల అధికారి శారద బుధవారం డిపిఆర్వో కార్యలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంకలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ పూజారి గౌతమిని కలిసి పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యం కోసం పని చేయాలి

**- జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి - ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఈవో**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని మంచి మార్గంలో నడవాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు.ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను జగిత్యాల జిల్లా విద్యా శాఖా అధికారి డా.బి.జగన్ మోహన్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు.అనంతరం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను అన్ని రంగాల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.నేటి సమాజంలో విద్యార్థులు యువకులు మద్యం,మత్తుకు బానిసలు కాకుండా జాగ్రత్త పడలన్నారు.అఖిల భారత విద్యార్థి సమైఖ్య విద్యార్థి ఉద్యమాలతో పాటు విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని డిఈఓ జగన్మోహన్‌రెడ్డి కోరారు.రాబోయే ఎస్ఎస్సీ బోర్డు పరీక్షలలో ప్రతి విద్యార్థి మంచి గ్రేడ్‌లు సాధించి తల్లిదండ్రులు,పాఠశాల,జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు.ఈ



కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్,పట్టణ అధ్యక్షుడు శివసాయిరెడ్డి,సంయుక్త కార్యదర్శి రాహుల్,కౌన్సిల్ సభ్యుడు నాగరాజు,ఓంకార్,అనిల్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**- వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి**

**వేములవాడ, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత మనందరి బాధ్యతని వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా వరకు రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే జరుగుతుంటాయని అన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి, ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ చాలా వరకు ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు మానవ తప్పిదాల వల్లనే జరుగుతుంటాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవంగ్ చేయవద్దని, అతివేగంగా వాహనాలు నడుపుతూ మనతోపాటు తోటి వారి ప్రాణాలకు ముప్పు తేవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్



ధరించాలని, కారులలో వెళ్లే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా మెదలాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ కరుణాకర్, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నల్గొండ సభకు దూరంగా చందుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు

**- సమాచార లోపమా... పార్టీ అధికారంలో లేకపోవడమా**

**చందుర్తి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మంగళవారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లినప్పటికీ చందుర్తి మండలం నుంచి ఏ ఒక్క నాయకుడు నల్గొండ జిల్లాలో జరిగిన కెసిఆర్ బహిరంగ సభకు హాజరు కాకపోవడం విశేషం. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కాగా, అప్పటి నుంచి వేములవాడ నియోజక వర్గంలో కార్యకర్తలు పార్టీకి అంటి ముట్టనట్టుగానే వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పక్క మండలం అయిన రుద్రంగి నుంచి బస్సును ఏర్పాటు చేసుకొని నల్గొండ బహిరంగ సభకు తరలివెళ్లారు. చందుర్తి మండలానికి బస్సును ఏర్పాటు చేసినప్పటికీ ఒకరిద్దరు మాత్రమే సభకు వెళ్లేందుకు సిద్ధం కాగా, బస్సులో పూర్తి స్థాయిలో జనం లేకపోవడంతో ఆ బస్సు వెనక్కి మళ్లింది. చందుర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపిపి, మార్కెట్‌కమిటీ చైర్మన్, సింగల్ విండో చైర్మన్లు, సెస్ డైరెక్టర్‌తోపాటు వివిధ హోదాల్లో నాయకులు కొనసాగుతున్నారు. ఇంత మంది నాయకులు ఉన్న ఏ ఒక్కరూ వెళ్లకపోవడం శోచనీయం. కేవలం బిఆర్ఎస్ యువజన విభాగం వేములవాడ నియోజక వర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు మాత్రమే తెలటంగాణ ఉద్యమంపై ఉన్న మమకారంతో సభకు తరలివెళ్లాడు. ఇది ఇలా ఉండగా, నల్గొండ సభకు సంబంధించి పూర్తి సమాచారంతోపాటు బాధ్యతలు ఎవరూ తీసుకోకపోవడంతో సభకు వెళ్లడానికి క్యాడర్ ముందుకు రాకపోయిందని తెలిసింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొంత మంది నాయకులు తమ సొంతంగా డబ్బులు పెట్టామని, అట్టి డబ్బులు ఇవ్వడం లేదని అలకభూనినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయిందని, అందుకే సభకు వెళ్లలేదని మరికొంత మంది చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా నల్గొండ సభకు చందుర్తి మండల నాయకులు వెళ్లకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం దృష్టి సారించి నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరిచి, ఇలాంటి సంఘటన జరగకుండా చూడాలని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.



# దేశ వ్యాప్త సమ్మె భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :** కేంద్రంలో అదికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మె భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. మున్సిపల్ కార్మికులతో సన్నాహక సదస్సు వాల్ పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ రాజు, సాయిలు, నరసింహులు, గంగారాం, సుగుణ, నవీన్, రమేష్, గంగు, రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ రఘుచందర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల డిఎస్పీ బుధవారం బాధ్యతలు స్వీకరించిన రఘుచందర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## గొల్లపల్లి నరేష్‌ను అభినందించిన మెగాస్టార్ చిరంజీవి



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బ్లెడ్ డోనేషన్ మోటివెటర్ చొప్పదండి లయన్స్ క్లబ్‌వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్‌ను పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా హైద్రాబాద్‌లో అభినందించారు. గొల్లపల్లి నరేష్ 33 సార్లు రక్తదానం చేసి మానవతాను చాటుకున్నారు. రక్తదానం అవయవదానం లో మెగాస్టార్ చిరంజీవి ఎన్నో సంవత్సరాలుగా ఆయన సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. సిని పరిశ్రమలో ఎన్నో కళాత్మక చిత్రాలకు గాను పద్మవిభూషణ్ అవార్డు వచ్చినందుకు గొల్లపల్లి నరేష్ చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ గొల్లపల్లి నరేష్‌ను నేటి యువత ఆదర్శవంతంగా తీసుకోవాలని సూచించారు.

# మహిళా సాధికారిత కోసం కృషి

**- జగిత్యాలలో 16న టీ-లైఫ్ సంస్థ ప్రారంభం - టీ-లైఫ్ సంస్థ రాష్ట్ర ఆర్గనైజర్ దీపికారెడ్డి వెల్లడి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమకాళ్ల మీద తాము నిలబడే ధృడ సంకల్పంతో టీ-లైఫ్ అనే సంస్థను ఏర్పాటు చేశామని టీ-లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికారెడ్డి అన్నారు. మహిళా సాధికారికత దిశగా అడుగులు వేయడానికి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు శిక్షణ ఇప్పిస్తూ,అందుకోసం తీవ్ర కృషి చేస్తున్నామని దీపికారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మహిళలకు ఆయా రంగాల్లో శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి అవకాశాల కల్పన కోసం టీ-లైఫ్ మహిళా ఆర్గనైజింగ్ సంస్థ జగిత్యాలలో ఏర్పాటు జరుగుతుందన్నారు.ఈనెల 16న జగిత్యాలలో మాజీ మంత్రి,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,జిల్లా జడ్జి నీలిమ,అదనపు కలెక్టర్ లత,డిఎస్పీ రఘుచందర్,డాక్టర్ కనకదుర్గ తదితర ప్రముఖులచే టీ-లైఫ్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని టి-లైఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ తాటిపర్తి దీపికారెడ్డి తెలిపారు.మహిళలు ఈ సంస్థ ద్వారా శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని టీ-లైఫ్ జగిత్యాల జిల్లా ఆర్గనైజర్ పొన్నాల శిరీషా రెడ్డి కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన కమీషనర్ తిరుపతి

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌గా బి.తిరుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ దివాకర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న టి.రాజేశ్వర్ భూపాలపల్లి కమీషనర్‌గా బదిలీ చేస్తూ కోరుట్ల మున్సిపల్ క మీషనర్‌గా తిరుపతి నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు.



# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌లో ఘనంగా చదువుల తల్లికి వందనం, సరస్వతి హోమం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో ఎసి కళాశాలలో వసంత పంచమి(శ్రీ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకొని వైభవంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ వసంత పంచమి మహోత్సవ్-2024 వేడుకలను వేద బ్రహ్మణుల వేదమంత్రోత్సారణల మధ్య శాస్త్రోత్తంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి అమ్మవారి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువులతల్లి సరస్వతి మాతను ఆరాధించడం వలన సకల శుభాలు కలుగడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన భజనలు, ఆలపించినటువంటి సరస్వతి స్తోత్రమ్, సరస్వతి అష్టోత్తరం, భక్తి పారవశ్యాన్ని నింపింది, విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో



వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్‌ట్రీ వసంత పంచమి వేడుకలు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** వసంతపంచమి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని కరీంనగర్ భగవతి-ఆర్విన్‌ట్రీ పాఠశాలలో సరస్వతీ హోమ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేదపండితుల సారధ్యంలో సరస్వతీ హోమం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసానికి చిన్నపిల్లలు వారి తల్లిదండ్రులతో పాల్గొని విద్యార్థులకు అక్షరాబ్యాసాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాలల చైర్‌పర్సన్ బి.రమణరావు మాట్లాడుతూ.. వసంతపంచమి శుభసందర్భంగా హోమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ సరస్వతీ మాతా ఆశీష్యులు విద్యార్థులకు, అందరికి ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో నిర్వహించి హోమ కార్యక్రమం ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థులు ఆలపించిన శ్లోకాలు, పద్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులందరూ ఆ సరస్వతీ మాతా అనుగ్రహం పొందాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాదవితరణ చేశారు.



## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని పారమిత విద్యాసంస్థలలో వసంతపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకొని వేదపండితులచే సరస్వతీ పూజ, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అలాగే విద్యార్థులు వసంత పంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు, గానాలు, నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత, రాకేశ్, వినోద్‌రావు, వీయుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రిన్సిపాల్స్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకునే పరిస్థితుల్లో లేదు

### - బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాలను వంద రోజుల్లో భర్తీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకునే పరిస్థితుల్లో లేదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బండి సంజయ్ పాదయాత్ర బుధవారం కొనసాగింది. భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ



రేపు 13వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వబోతున్నారని, వారందరికీ బిజెపి పక్షాన శుభాకాంక్షలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవే చివరి నియామక పత్రాలు కాబోతున్నాయని అన్నారు. కట్టె కాలే వరకు తెలంగాణ కోసం పోరాడుతూనే ఉంటానని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను కొట్టిపారేశారు. కెసిఆర్ అంతటి మోసగాడు ఎవరూ లేరని, కట్టే కాలే వరకు తెలంగాణను దోచుకుంటూనే ఉంటారని ఎద్దేవ చేశారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల ప్రజా ధనాన్ని



దుర్వినియోగం చేసిన కెసిఆర్‌తోపాటు బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి ఉంటే కెసిఆర్‌ను అరెస్ట్ చేయడంతోపాటు ఆ కుటుంబ ఆస్తులన్ని అమ్మి ప్రజలకు పంచేవాళ్లమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదని, వంద రోజుల్లో ఒక్క మహిళ్యా అకౌంట్‌లో 2వేల 500 రూపాయలు వేస్తామని అన్నారని, రూ.2లక్షల రుణ మాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంట్ ఛార్జీలు ఫ్రీ అన్నారని, రైతు బంధు రూ.15వేలు ఇస్తామన్నారని, కానీ ఇప్పటి వరకు ఒక్కటి కూడా ఇవ్వలేదని, వారం పది రోజుల్లో ఎన్నికల కోడ్ రాబోతుందని, కోడ్‌ను సాకు చూపి కాంగ్రెస్ మామీలను అమలు చేయకుండా చేతులెత్తబోతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ కేంద్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మేరుగు అంజా గౌడ్, నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిడీఓను సన్మానించిన పంచాయితీ కార్యదర్శులు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంనకు కొత్తగా వచ్చిన ఎంపిడీఓ మధుసూదన్‌ను మండలంలోని పదిహేడు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా సన్మానించారు. అనంతరం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంతో బాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, ఉపాధి హామీ, గ్రామపంచాయితీ శానిటేషన్ తదితర అంశాలపై ఎంపిడీఓ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎండీ ఖాజామొయినొద్దిన్, ఈఓపీఆర్‌డీ శ్రావన్‌కుమార్, మండల పరిషత్ సిబ్బంది స్వరూప రాణి, అజ్మత్, ఉపాది హామీ శాఖ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, శ్రీకాంత్, శ్రావన్, అనూష, శామారాణి, జ్యోతి, రాజేశ్వర్‌రావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల నూతన ఎంపిడివో గా తిరుపతి బాధ్యతల స్వీకరణ

**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వుల మేరకు ఓదెల మండలం ఎంపిడివో గా జి. తిరుపతి బాధ్యతలు చేపట్టారు. జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలంలో విధులు నిర్వహిస్తున్న జి. తిరుపతి ని ఎన్నికల బదిలీలలో భాగంగా ఓదెల మండలానికి బదిలీ చేయగా నూతనంగా వచ్చిన ఎంపిడివో ను ఎంపిపి కునారపు రేణుక దేవి కార్యాలయం సిబ్బంది శాలువాను కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వాజీద్, సూపరిండెంట్ శ్రీధర్, టైపిస్ట్ హరిప్రసాద్, సతీష్, ఏపిఓ రమేష్, ఈసి శ్వేత, గ్రామ పంచాయతీ కార్య దర్శులు పాల్గొన్నారు.



## ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

**రాయికల్, ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలోని కస్తూరీబా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్స్ అందజేశారు. వేదిక మండలాధ్యక్షుడు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం ప్యాడ్స్ అందజేశామన్నారు. మండల జర్నలిస్ట్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, సిబ్బంది రాధ, రాజశ్రీ, అరుణశ్రీ, నాయకులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని రక్షించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ప్రజలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ధర్మారం శివారు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లిలో ఉన్న 3,4వ వార్డు పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెం: 435 లో గల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని జిల్లా కలెక్టర్ కు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. సర్వే నెం: 431లోని ప్రభుత్వ భూమి 1994 సంవత్సరంలో బీడీ కార్మికులకు ఇండ్ల స్థలాలకు కేటాయించడం జరిగింది. అసలైన లబ్దిదారులు గాకుండా విలువైన భూమిని భూ బకాసురులు రాత్రికి రాత్రే మొరం పోసుకుంటూ కబ్జా చేస్తున్నారు. ఇండ్లు నిర్మించుకుంటున్నారు. ఇట్టి విషయంపై తహశీల్దార్ కు మున్సిపాలిటీ కమీషనర్ కు ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, మున్సిపాలిటీ కమీషనర్ అండదండలతో మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉద్యోగి ఖాబ్జా చేశాడు. సుమారు రూ. 14వేల ధర పలుకుంది. అడ్డుకుంటున్న గ్రామ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. 3,4 వార్డుల పరిధిలో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇండ్లు నిర్మించుకున్న భూ ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల పాలు కాకుండా అట్టి భూమిని ప్రజా అవసరాల కోసం వినియోగించడానికి చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి**




**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్, తెలంగాణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా లేదని, నిరుత్సాహపరిచే విధంగా ఉందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలకు సరిపడా నిధులు కేటాయించలేదని అన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని చెప్పడం ఆహ్వానించదగినది అన్నారు. ఎన్నికలకు ముందు వివిధ రకాల డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా నిధులు కేటాయించలేదన్నారు. 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీకి నిధులు కేటాయింపులు లేవని, ఎప్పుడు రుణమాఫీ చేస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. రబీ సీజన్ రైతుబంధు డబ్బులు ఇంకా రైతులకు అందజేయాలని అన్నారు. వ్యవసాయ శాఖకు కేవలం 19,746 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ ఊసే లేదన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు కూలీలకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, చెల్పూరి రాములు, దండిగారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలోని శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సరస్వతి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 22 మందికి అక్షరాభ్యాసం చేయించారు. ఇదిలా ఉండగా ఈ పాఠశాల పూర్వ విద్యార్థి నార్ల వెంకటేశ్వర్లు ప్రత్యేక శిశు వాటిక గదికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిని అధ్యక్షుడు జోజుల ప్రహ్లాద రావు, సమితి కార్యదర్శి ఐత బాబున్న, సభ్యులు వెన్నంపల్లి నారాయణ, పూర్వ విద్యార్థులు, ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు.

## జాతరకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**- బిజెపి మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి**



**కమలాపూర్, ప్రభాత వార్త:** సమ్మక్క – సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని బిజెపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపూర్ మండల కేంద్రంలో జరుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెట్లను అక్కడ పనిచేస్తున్న గుత్తేదారు తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. భక్తులు సేద తీరుతున్న చెట్లను తీసేయడం వల్ల అక్కడ నీడ కరువైందని అన్నారు. ప్రత్యామ్నాయంగా షామీనాలు లేదా టెంట్లు వేసి నీడ కల్పించాలని అదే విధంగా భక్తులు వాడుకోవడానికి నీరు త్రాగడానికి అదే విధంగా భక్తులు వాడుకోవడానికి నీరు త్రాగడానికి మంచినీరు, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని గ్రామ అధికారులను కోరారు. తొలగించిన చెట్ల ప్రాంతంలో, జాతర పరిసర ప్రాంతాల్లో జూన్ రెండోవారంలో మొక్కలు నాటి వాటిని గ్రామపంచాయతీ అధికారులు వాటికి నీరు అందించి సంరక్షించాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, జాతరకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా కనీస సౌకర్యాలు ఖచ్చితంగా కల్పించాలని డిమాండ్ చేశారు.

## జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ గా ఎండి. ఆయాజ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సివల్ కమీషనర్‌గా సిరిసిల్లలో పనిచేస్తున్న మున్సివల్ కమీషనర్ ఎండి. ఆయాజ్ బదిలీపై జమ్మికుంటకు రానున్నారు. జమ్మికుంటలో ప్రస్తుతం పనిచేస్తున్న మున్సివల్ కమీషనర్ బి. శ్రీనివాస్ బదిలీపై నర్సంపేటకు వెళ్ళనున్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తనదైన మార్క్ చూపిస్తూ మున్సివల్ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించిన మున్సివల్ కమీషనర్ ఎండి. ఆయాజ్ జమ్మికుంటను కూడా సిరిసిల్ల మున్సిపాలిటీ లాగా అభివృద్ధి చేస్తారని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించే కమీషనర్ ఎండి. ఆయాజ్ పార్టీలకు అతీతంగా పనిచేస్తారని పట్టణంలోని సమస్యలను పరిష్కరిస్తారని, ఇక్కడి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా వసంత పంచమి, అక్షరాభ్యాస వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బుధవారం వసంత పంచమి వేడుకలలో భాగంగా పాఠశాలలోని సరస్వతి మాత మందిరం వద్ద పూజారి సంతోష్ అయ్యగారి చేతుల మీదుగా సరస్వతి మాత యజ్ఞం చేసి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ అక్షరాభ్యాసంలో జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంతాల్లోని గ్రామాల నుండి వచ్చిన 60 మంది చిన్నారులకు అక్షర స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి, కౌన్సిలర్ గాజుల భాస్కర్, పాఠశాల సమితి ప్రబంధ కారిణి, అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజిఎడ్డి, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, గుండా తిరుపతయ్య, బుర్ర శివయ్య, రావికంటి నీలకంఠం, దొంతుల రాజ్ కుమార్, గర్రెపల్లి నిరూపారాణి, గర్రెపల్లి అరుణ్, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, హితైషులు, పోషకులు, ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో వీణవంక సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ను ఛైర్మన్ పాడి రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జాతర ఉత్సవ కమిటీ పోస్టర్ ను ఆవిష్కరించి దీనికి ముందు సమ్మక్క జాతర ఏర్పాటు పనులను ప్రారంభించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గంగాడి రాజిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ రఘుపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఈనెల 21న సమ్మక్క గద్దెకు, 22న సారలమ్మ గద్దెకు, 23న మొక్కులు చెల్లించుకొనుట జరుగుతుందని, మినీ మేడారం వలె పేరొందిన ఈ వీణవంక జాతరకు పక్కనే నీటి వసతి, చక్కటి బస్ రవాణా మార్గం, రైలు మార్గం కలిగి ఉంది. ప్రతి ఏటా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు గతం కన్న మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ నర్సంచ్ ఐలయ్య, కో ఆప్షన్ మెంబర్ హామీద్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, కమిటీ సభ్యులు మాదాసు సునీల్, నీల ఎల్లయ్య, అమృత ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో జాతీయ రహదారి నెంబర్ 163జి నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణలో భాగంగా మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. మైదంబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామంలో భూసేకరణకు సంబంధించి, అవార్డు విచారణ చేపట్టారు. ఈ సమావేశంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్‌టిఎస్ఎ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డీఓ సమాధానం చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టే భూసేకరణకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఎంపిటిసి శ్యామల సదానందం, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐ శ్రీధర్, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం




పెద్దపల్లి, ప్రభాతవార్త.

వసంత పంచమిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులకు వేదమంత్రాలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీ దేవీ జన్మదినం అయిన ఈ వసంత పంచమి పర్వదినాన్ని ప్రతి ఒక విద్యార్థి యొక్క విద్యా భ్యాస తొలి మెట్టుగా భావించి, ఈ రోజున పిల్లలకు పలకపైన అక్షరాలు దిద్దించి, వారి విద్యకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలలో సరస్వతీ మాత వేషాధారణలో విచ్చేసిన విద్యార్థినీలందరూ ఆకర్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు, చిన్నారుల తల్లిదండ్రులు సరస్వతీ దేవీ పూజలో పాల్గొని, విద్యార్థులకు మంచి విద్యను, తెలివి తేటలను ప్రసాదించాలని ఆ మాతను వేడుకున్నారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, స్రవంతి, నవీన్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వేద పండితుల పూజల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమేష్ రావు, గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల లాస్య ప్రసాద్, నాయకులు స్వామి, సంతపూరి బాలు, గంగ మల్లయ్య, తిరుపతి, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్ ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూపాయలు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను బుధవారం జడ్పిటిసి నాగం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమేష్, గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల లాస్య ప్రసాద్, నాయకులు స్వామి, సంతపూరి బాలు, గంగ మల్లయ్య, తిరుపతి, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న గృహజ్యోతి దరఖాస్తుల స్వీకరణ

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు నేటితో గడువు ముగియనుందని సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ఎఈ మహేష్ తెలిపారు. చందుర్తి, రుద్రంగి మండలాల విద్యుత్ వినియోగదారులు సెస్ కార్యాలయంలో సంబంధిత గ్రామ పంచాయతీ వద్ద సెస్ సిబ్బందికి కరెంట్ బిల్లు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ అందజేయాలని అన్నారు.

## 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆర్జీ 1 ఆర్గనైజింగ సెక్రటరీ పోగుల శేఖర్, ఉపాధ్యక్షులు మిర్జా ఫయాజ్ బేగ్, కార్యదర్శి ఇందారపు రాయపోశంలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా 16న జరుప తలపెట్టిన దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో అన్ని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చల పిలుపులో భాగంగా సింగరేణిలో బంద్ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం చేసే ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా కార్మిక సంఘాలకు సంబంధించిన, కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించిన కేంద్ర బిజెపి సర్కారు ఫాసిస్ట్ ప్రభుత్వం సెక్టార్లను ప్రైవేటైజేషన్ చేసేందుకు బడా వ్యాపార సంస్థలకు అప్పగించటం పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## రోడ్డు భద్రతపై ఆర్టీసీ బస్సు డిపో వద్ద అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా గోదావరిఖని ఆర్టీసీ బస్సు డిపో వద్ద అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంవిఐ బీమ్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతను పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా చేర్చాలని అన్నారు. బస్సు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని, రోడ్డు క్రాస్ చేసే సమయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గమనిస్తూ వాహనాలను నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లు, కార్మికులు డిపో నుంచి మున్సిపల్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంతర్గాం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఉదయ్ కిరణ్, గోదావరిఖని డిపో మెనేజర్ నాగభూషనంతోపాటు ట్రాఫిక్ మెనేజర్ గీతాకృష్ణ, ఎఫ్ఎమ్ సంధ్య, రవాణా శాఖ సిబ్బంది నజీర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ట్రినిటి పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని ట్రినిటి ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరస్వతీ మాత పూజా కార్యక్రమం, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ట్రినిటి విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి సతీసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ట్రినిటి విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా అక్షరాభ్యాసం చేయించారు. ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టిన రోజును వసంత పంచమి పండుగగా జరుపుకుంటామని, అక్షరాభ్యాసం చేయించుకున్న విద్యార్థులు అమ్మవారి దీవెనలతో విద్యారంగంలో ప్రతిభ చూపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి పిల్లలతో సహ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ పాలక వర్గం రద్దు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ చైర్ పర్సన్ బుర్ర మౌనిక, వైస్ చైర్మన్ అన్నేడి మహిపాల్ రెడ్డితో సహ సభ్యులందరి పదవులను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో బిఆర్ఎస్ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చినట్లయ్యింది. రాబోయే లోక్ సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన పాలక వర్గాన్ని నియమిస్తారని తెలుస్తోంది. సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్సనల్ ఇన్‌ఛార్జిగా వరంగల్ ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకులు అజ్మీరా రాజును నియమిస్తూ మార్కెటింగ్ సంచాలకులు లక్ష్మీబాయి ఉత్తర్వులు జారీ చేశారు.

## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణు మాధవ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా కట్ల వేణు మాధవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన మల్లికార్జున్ హుస్నాబాద్‌కు బదిలీపై వెళ్లగా, ఆ స్థానంలో కొత్తపల్లి నుంచి బదిలీపై సుల్తానాబాద్‌కు వచ్చిన వేణు మాదవ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కౌన్సిలర్ల సహాయ, సహకారాలతో సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రకాల అభివృద్ధి పరిచేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను పలువురు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మార్చి 31 వరకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగెల్వేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని ఆ ప్రకటనలో కోరారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



వేములవాడ, ప్రభాతవార్త.

రేవతి నక్షత్రం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. అనంతరం పద్మనాభ స్వామి వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం చేశారు. పరివార దేవతలకు అర్చనలు, సాయంత్రం సదస్యం గావించారు.

## నేటితో గృహజ్యోతి దరఖాస్తుల స్వీకరణ ముగింపు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు నేటితో గడువు ముగియనుందని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్తాబాద్ మండలాల విద్యుత్ వినియోగదారులు సెస్ కార్యాలయంలో సంబంధిత గ్రామ పంచాయతీ వద్ద సెస్ సిబ్బందికి కరెంట్ బిల్లు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ అందజేయాలని అన్నారు. ఈ అవకాశాన్ని సెస్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నేడు ప్రత్యేక గ్రామ సభ

మైటెంక్లయినకాలనీ, ప్రభాతవార్త.

నేడు వెంకట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక గ్రామ సభను నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుంచి 15 వరకు జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులపై ఈ గ్రామ సభలో మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయి అధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్స్, లైన్‌మెన్, రేషన్ డీలర్ సకాలంలో హాజరు కావాలని సూచించారు.

# టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షునిగా నాగిళ్ళ మురళి

***నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:***
టిఎన్‌జీవో జిల్లా అధ్యక్షునిగా నాగిళ్ళ మురళిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జె. శేఖర్ రెడ్డిలను ఏకగ్రీవంగా బుధవారం పట్టణంలోని టిఎన్‌జీవో జిల్లా కార్యాలయంలో ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షునిగా డిఐ రాజు, జిల్లా కోశాధికారిగా మేడి జయరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా పాల్వాయి గామయ్య,డి. యాదయ్య, కొంగర దశరథ, తిరునగిరి రమాదేవి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఈసం రమేష్, దిరావత్‌సైదులు నాయక్, మహమ్మద్ అన్వర్, ఎన్. రమ్యసుధ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.భాస్కర్, పబ్లిసిటీ సెక్రటరీగా ఏ రామకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఆర్ బిక్షం, బుర్రి కిరణ్‌కుమార్, జై అనురాధ, సబ్వేరా సుల్తానాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి ఎలక్షన్స్‌కి మాజీ జిల్లా అధ్యక్షులు పందిరి వెంకటేశ్వర మూర్తి, మామిడాల రమేష్, ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. ఎలక్షన్ నిర్వహణలో సంబందిత సభ్యులందరూ పాల్గొన్నారు. ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన ఎం.శ్రవణ్‌కుమార్ సేవలను రాష్ట్రస్థాయిలో ఉపయోగించుకుంటామని తెలియజేశారు. ఈ



సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ళ మురళి, జై శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం అనునిత్యం పోరాడుతామని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోతామని అన్నారు.

## పంట పొలాల పరిశీలన

### ..మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్


***మునుగోడు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:***
మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో వరి పంట పొలాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు గమనించడం జరిగిందని అన్నారు. రైతులు యూరియా పై పాటుగా చల్లేటప్పుడు ఎక్కువ మొత్తంలో చల్లవద్దదని ,ఎకరాకు 25 కెజిల యూరియాలో 15 కెజిల పొటాషియం కలిపి చల్లాలని తెలిపారు. పొటాషియం లోపం ఉండటంవల్ల రైతులు ఖచ్చితండా పోటాషియం ఎరువును పైపాటుగా చల్లుకోవాలని, దీనివల్ల గొలుసు గట్టిగా రావడం,గింజ తాలు పోకుండా ఉండేందకు సహాయపడుతుందన్నారు. అగ్గి తెగులు,మెడ మెరుపు, పొట్ట కుళ్ల వంటివ తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడులు రావడానికి దోహదపడుతుందని



అన్నారు.అగ్గి తెగులు నివారించడానికి ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు లేదా వాలిడామైసిన్ 500ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలిన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యాదగిరి, గ్రామ కార్యదర్శి లింగస్వామి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

***చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:***



ఈనెల 16న జరుగు దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బందు జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. బుధవారం నాడు చిట్యాల మండల కేంద్రంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కంచారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతరేక విధానాలు అవలంభిస్తుందని ప్రజలకు అవసరమైనటువంటి నిత్యావసర సరుకుల ధరలు పెంచి ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రెడపాక మల్లయ్య, సిరిపంగ యాదయ్య, హెచ్చు సైదులు, మేడి శంకరయ్య, మాంకాళి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌ను విజయవంతం చేయాలి

***చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:***
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 16న జరిగే కార్మికులు సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో బుధవారం నాడు జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు చిట్యాల మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అరూరి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఎండి సలీం, జిట్ట నగేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

***మునుగోడు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:***




మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్లో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాద్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగాతమ తరగతి గదులలో విద్యార్థులకు ఉత్తమ బోధన చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాద్యాయులు మాదగోని భిక్షం గౌడ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనురాధ, ఉపాద్యాయ బృందం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మునుకుంట్లలో యువత ర్యాలీ



**కట్టంగూర్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న భారత్ జవాన్‌లపై జరిగిన మారణ హోమంలో అసువులు భాసిన అమరజవాన్లకు మునుకుంట్లలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముడుసు బిక్షపతి మాట్లాడుతూ దేశ రక్షణకు భారత్ జవాన్లు చేస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు.బిజెపితోనే దేశ రక్షణ సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో గుల్లి నరేష్, కడారి మల్లేష్, తెలగమల్ల యాదగిరి,నూకబత్తిని నారాయణ,ఇప్పలపల్లి రవి,చిలుముల వెంకన్న, పోషనబోయిన లింగస్వామి, రాహుల్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ల పట్టివేత

***చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:***



వాణిజ్య అవసరాలకు గృహ వినియోగించే గ్యాస్ సిలిండర్లు వాడుతున్న హోటల్స్, దాబాలు, టీ సెంటర్‌లపై బుధవారం అకస్మికంగా దాడి చేసి 26 సిలిండర్‌లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆదేశాల మేరకు సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా కృష్ణ

***చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:***



చిట్యాల మండల నూతన తహశీల్దార్‌గా జి.కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం తహశీల్దార్‌గా పని చేస్తున్న జి. దశరథ నల్లగొండ జిల్లా చండూరుకు బదిలీపై వెళ్ళారు. మల్కాజిగిరి జిల్లా నుండి కృష్ణ బదిలీపై చిట్యాల తహశీల్దార్‌గా వచ్చారు.

## పుల్వామా అమరవీరులకు నివాళులు

***చిట్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:***



పట్టణంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో జమ్ముకాశ్మీర్‌లో 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడిలో మరణించిన భారత సైనికులకు ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొవ్వొత్తులతో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ పోల గోవర్ధన్, ఉపాధ్యాయులు గంగపురం రాము, బాలగోరి లింగయ్య, ఎండి నేహ, అనిత, చంద్రశేఖర్, మహమ్మద్ ఫరీద్, మధు విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

## గట్టుప్పల్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాములు

***చండూరు/గట్టుప్పల,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:***



గట్టుప్పల తహసీల్దార్‌గా కె.రాములు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సంబందిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని అన్నారు. మండలంలోని ప్రజలు, ప్రజా ప్రజా ప్రతినిధులు సహకించాలని కోరారు.

## గృహజ్యోతి ధరఖాస్తుదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలి

***చండూరు,14ఫిబ్రవరి,ప్రభాతవార్త:***
చండూరు మున్సిపాలిటిలోని విద్యుత్ వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి ఉచిత విద్యుత్ అమలులో భాగంగా 200లోపు విద్యుత్ వినియోగించే గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకానికి కావలసిన పత్రాలు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతోపాటు మొబైల్ నెంబర్‌ను మున్సిపల్ ఆఫీస్‌లోగాని, విద్యుత్ బిల్లు వసూలు కేంద్రంలోగాని విద్యుత్ సిబ్బందికి ఈ నెల 15వ తేదీలోగా అందజేసి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ లైన్‌మెన్ షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## లోపేటలో సాంస్కృతిక కార్యక్రమాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచే పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాలు, ఆడపల్లలని పుట్టనిద్దాం ఎదగనిద్దాం బేటి బచావో బేటి పడావో అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది. యువత పెడుతూన పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది మరణాలపాలవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్నకలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో



ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్య క్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ రాజనర్సు ఈదు నూరి పద్మ కోండ్ర వెంకన్నగౌడ్,ఇల్లందుల మల్లేష్‌గౌడ్,దీకొండ శ్రావణ్, జిన్న రమ సలేంద్ర రాజన్న,కన్నూరి రేణుక,కట్కూరి శ్రీవల్లి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భక్తుడు పోగొట్టుకున్న పర్స్‌ను అప్పగించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు వెళ్ళేదారిలోని బొజ్జ పోతన్న పార్కింగ్ స్థలం వద్ద ఓ భక్తుడు తన పర్సు పోగొట్టుకోగా అదే ఏరియాలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కు అనుమానస్పందంగా కనిపించిన ఓ వ్యక్తి వద్ద పర్సు ఉన్నట్లు కనిపెట్టగా వెంటనే అట్టి పర్సును స్వాధీనం చేసుకుని పర్సులో ఉన్న ఆధార్, డ్రైవింగ్, పాన్ కార్డులపై ఉన్న ఆధారాలతో సంబంధిత వ్యక్తికి సమాచారం అందించారు. ఈ మేరకు బుధవారం డబ్బుతిమ్మాయపల్లికి చెందిన సూర్య కళాధర అనే వ్యక్తిని పిలిపించి పూర్తి ఆధారాలు, పూర్తి వివరాలు తెలుసుకుని పర్సు, అందులో ఉన్న 750 రూపాయల నగదును సంబంధిత వ్యక్తికి అందజేశారు.

## మల్యాల ఎంపిడివో గా ఆవునూరి స్వాతి

మల్యాల, ప్రభాత వార్త:

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని 14 మంది ఎంపిడివోలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా మల్యాల మండలానికి ఎంపిడివోగా కరీంనగర్ జిల్లాకు చెందిన ఆవునూరి స్వాతిని బదిలీ చేశారు. ఈ మేరకు ఆమె బుధవారం మల్యాలలో బాధ్యతలు చేపట్టారు. కాగా ఇప్పటి వరకు సారంగాపూర్ నుండి డిప్యూ టేషన్ పై మల్యాలలో ఎంపిడివోగా విధులు నిర్వహించిన వెంకటేశం సారంగాపూర్ కు బదిలీ అయ్యారు.

## జూలపల్లి ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ

జూలపల్లి,ప్రభాతవార్త :



ఎంపీడీవోగా బాధ్యతల,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండలం కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇటీవల జగిత్యాల జిల్లా నుండి జూలపల్లికి బదిలీపై వచ్చిన ఎంపీడీవో పద్మజ కు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి పుష్పగుచ్ఛమిచ్చి అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కిరణ్,పంచాయతీ కార్యాదర్శి లచ్చయ్య,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్,జూనియర్ అసిస్టెంట్,సీనియర్ అసిస్టెంట్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు ఎంపీడీవో గా వై భాస్కరరావు బాధ్యతలు స్వీకరణ

ఎలిగేడు,ప్రభాతవార్త ::



ఎలిగేడు మండల నూతన ఎంపీడీవోగా కరీంనగర్ జిల్లా నుండి ఎలిగేడు ఎంపీడీవోగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో వై భాస్కరరావును ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు ఆఫీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించారు.

## నూతన ఎస్పై శ్రీధర్‌కు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త :



ఎస్సై శ్రీధర్‌కు ఘన సన్మానం,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని బహుకరించిన పెద్దపల్లి జిల్లా బిజేవైఎం ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతిబస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,సంకెళ్ల లక్ష్మీ నరసయ్య, సంకెళ్ల నరసయ్య, అల్లాడి శేఖర్ స్వాగతం పలికినారు.

## ఇంటి నుండి వెళ్ళిపోయిన తల్లి, కుమారుడిని అప్పగించిన బ్లూ కోర్టు సిబ్బంది

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత తన 14 ఏళ్ళ కుమారిడితో మంగళవారం రాత్రి ఇంటి నుండి వెళ్ళిపోగా ఆమె భర్త అర్ధరాత్రి 100 నెంబర్ కి ఫిర్యాదు చేయడంతో వెంటనే రంగంలోకి దిగిన మల్యాల బ్లూకోర్టుకు చెందిన కానిస్టేబుల్ ప్రసాద్, హోంగార్డ్ నర్సింగ్ లు సదరు వివాహిత సెల్ ఫోన్ ట్రాకింగ్ చేసి చాకవాక్యంతో ఆరా తీసి తల్లి, కుమారుడిని ఆచూకీ కనుక్కొని జగిత్యాల బస్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకుని వారి బంధువులకు అప్పగించారు.

## సరస్వతి దేవి ఆరాధన వల్ల సద్బుద్ధిని పొందుతారు

– భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు



ఎలిగేడు,ప్రభాతవార్త : సరస్వతి దేవి ఆరాధన వల్ల పిల్లలు సుద్బుద్ధిని పొందుతారని అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులవుతారని భరోసా స్వచ్ఛందసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు అన్నారు. బుధవారం సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా సంస్థ సభ్యులు శివజ్యోతి,మంజుల,శ్రీనివాస్,గ్రామస్తులు దేవర్శెని శోభారాణి,పంగ భాస్కర్,పాత తిరుపతయ్య, సులోచన, సృజన, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



గుధవారం వసంత పంచమి సందర్భంగా మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ ఆ ంజనేయ స్వామి దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామి వారికి సింధూర , పంచామృతాభ ఇషే కములు, అష్టోత్తర శతనామావళి, అర్చనలు, ఆకు పూజలు ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మాజి గ్రామ సర్పంచ్ యల్లమ్మ శ్రీను, ఉపసర్పంచ్ భవాని నాగేష్, బొంగు ధనలక్ష్మి, కన్నెబోయిన అనిత, బొంగు వెంకటమ్మ, బెల్లి అయిలమ్మ, బోంద దేవేందర్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నకు దర్శించుకున్న జగిత్యాల నూతన డిఎస్పి

మల్యాల, ప్రభాత వార్త:



ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డిఎస్పిలను బదిలీ చేయగా నూతనంగా జగిత్యాల డిఎస్పిగా నియమితులైన డి. రఘు చందర్ బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈవో వెంకటేష్ ఆదరణలో శ్రీ స్వామివారిని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి తీర్థ ప్రసాదం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ దామోదర రెడ్డి, మల్యాల ఒకటవ ఎస్ఐ అబ్దుల్ రహీం, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:*




హాలియా మున్సిపాలిటీలోని ట్రైం పాఠశాలలో వసంత పంచమి,జ్ఞాన సరస్వతి దేవి జన్మదినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల యజమాన్యం సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించా వేద పండితుల సమక్షంలో చిన్నారులకు జ్ఞానజ్యోతులు వెలిగేలా అశీర్వచనాలు అందజేసి అక్షరభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కత్తి కోటిరెడ్డి, చిన్నారులు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**న్యూకిడ్స్ పాఠశాలలో:** హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాలలో వసంత పంచమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూగ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం విద్యార్థులచే తల్లి తండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మనాది రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:*



ఈనెల 11వ తేదీన నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి 9వ కరాటే టోర్నమెంట్‌లో హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభణు కనబరిచి పథకాలను సాధించారు. పాఠశాలకు చెందిన సిద్దు 2 స్వర్ణ, ప్రవశ్రీ 2 కాంస్య, లేహాన్య, యశ్వితి, మన్వీ, జస్వికి, యువరాజ్, కార్తికేయ, వంశీ, రిత్విక్, హరిషిత,, రాంచరణ్‌లు కాంస్య, ధర్మతేజ రజిత పథకాలను సాధించినట్లు పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈసందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను అందజేశారు. అనంతరం విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాస్‌లు, గోపినాయర్, పీఈటీ యడవల్లి రాంబాబు, ఊర విజయ్‌కుమార్, కరాటే మాస్టర్ కె.సైదులు అభినందించారు.

# ఘనంగా బసంత్ పంచమి

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్‌లో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సరస్వతి దేవి దేవాలయంలో బసంత్ పంచమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాన్ని దేవాలయ అర్చకులు శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలు

*నాగార్జునసాగర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్‌లో బుధవారం మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్త్ డ్యాంపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాములు ఉద్యోగ సంఘాల నాయకులు రాజా, స్థానిక పాత్రికేయులు మల్లికార్జునరావు, శ్యామ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ మహిళ మృతి

*పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి14,ప్రభాతవార్త:*



ప్రమాదావశాత్తు విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని మేడారం గ్రామంలో బుదవారం నాడు చోటుచేకుంది,గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం మేడారం గ్రామాన్ని చెందిన గొంగడాల జానమ్మ 33సం,ఇంట్లో పని చేసుకుంటూ టీవీ పక్కన ఉన్న ప్లగ్‌ను వేసే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు,చుట్టు ప్రక్కల ఉన్న బందువులు వచ్చి చూసే సరికి విద్యుత్ షాక్ తగిలి పడిపోయినట్లు తెలిపారు, మృతురాలికి భర్త,కొడుకు,కూతురు ఉన్నారు,మృతురాలు భర్త గొంగడాల శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు, తెలిపారు.

# ఘనంగా శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి నగర సంకీర్తన

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:*



నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టులో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి నగర సంకీర్తన బుధవారం పట్టణంలోని రామగిరిలోని రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు రాకుండా ఉండేందుకు అన్ని రకాల భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, నార్కట్‌పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఉషయ్య



గౌడ్, భూపాల్‌రెడ్డి, నేతకాని కృష్ణయ్య, రేగట్టే రాజశేఖర్‌రెడ్డి, పున్నపురాజు యాదగిరి, వారాల రమేష్, రేగట్టే నరసింహారెడ్డి, నల్లగొండ పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14:*



బంజారుల అరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని గిరిజన ప్రజా సమాఖ్య నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ సర్ధార్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి తండాలో బోగు బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. మహారాజ్ జయంతి నాడు సెలవు దినంగా ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డికి, సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలకు జిల్లా బంజారులందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జటావత్ తులస్యానాయక్,రమావత్ నరేష్‌నాయక్, రమావత్ హేమ్లానాయక్, కృష్ణ, బాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసీఎస్ చైర్మన్,వైస్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

*పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి14,ప్రభాతవార్త:*

పిఏపల్లి మండల సహకార సంఘంకు నూతనంగా ఎన్నికైన చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి,వైస్ చైర్మన్ సపావత్ సీతారాం నాయక్‌లకు డైరెక్టర్లు, అధికారులు,ప్రజలు బుదవారం నాడు సహకార సంఘం కార్యలయంలో ఘనంగా సన్మానించారు,అనంతరం ఆయన కార్యలయంలో పూజా కార్య క్రమాలు నిర్వహించి చెక్కులపై తొలి సంతకం పెట్టిన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు,రైతులకు అందరికి అందుబాటలో ఉంటు వారి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో సీఈఓ వెంరటేశ్వర్‌రెడ్డి, డ్రైరెక్టర్లు మద్దిమడుగు అచ్యుత్‌కుమార్, జానిమియా, ఆంజనేయులు, రమేష్‌నాయక్, నాయకులు తేర సుదాకర్‌రెడ్డి, తేర రాజు,శ్రీనివాస్‌రెడ్డి,గోర్ల శ్రీనివాస్, ఘనపురం శంకర్,జానారెడ్డి, దర్మపురం శ్రీనివాస్,చందు,తూటిపల్లి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

గంగాధర,(ప్రభాతవార్త)...

గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం హైస్కూల్‌లో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చదువుల తల్లి సర్వతీ చిత్రపటానికి పూలమాలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యతో పాటు భక్తి శ్రద్ధలతో గురువులను గౌరవంగా ఆహ్వానించారు. వేడుకల సందర్భంగా నృత్యాలు,స్కిట్ తదితర కార్యక్రమాలతో పాఠశాలకు వచ్చిన తల్లితండ్రులను ఆకట్టుకున్నారు. సరస్వతీ వేషధారతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు ఉచిత అడ్మిషన్ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం,గుజ్జుల గోపాల్‌రెడ్డి,అధ్యాపకబృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతు బాంధవులు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగురి మహిపాల్‌రెడ్డి

కొడిమ్యాల,(ప్రభాతవార్త) :



రైతుల సమస్యలు తెలిసిన వ్యక్తి మేడిపల్లి సత్యం చొప్పదండి ఎమ్మెల్యేగా గెలుపొందడంతోనే చొప్పదండి రైతులకు సకాలంగా సాగునీరు అందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగురి మహిపాల్‌రెడ్డి బుధవారం ఎల్లంపల్లి నీరు కొడిమ్యాల మండలం మైసమ్మ చెరువులోకి విడుదల అయిన సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో రైతులు పంట పొలాలు ఎండిపోతున్నాయని ప్రతిపక్ష నాయకుడిగా మేడిపల్లి సత్యం రైతులతో కలిసి రోడ్డు ఎక్కి ధర్నా చేస్తే తప్పా నీరు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం ప్రత్యేక చొరవ వల్ల సకాలంలో పంట పొలాలకు నీళ్ల రావడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని సకాలంలో సాగు నీరు అందించినందుకు ఎమ్మెల్యేకు రైతులు పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైసమ్మ చెరువు వద్ద నీళ్లకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, మాజీ కెడిసిసిబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బండి లక్ష్మీరాజ ం, లక్ష్మారెడ్డి, భూషణ్‌రెడ్డి, దిల్లిప్, తాజోద్దీన్, మ్యాకపెల్లి రాజు, వినోద్, తాళ్లపల్లి అంజ య్య, సురే ంధర్‌రెడ్డి, రాఘవరెడ్డి, చెల్ల లక్ష్మణ్, రాములు, కిషన్‌రెడ్డి, కంచర్ల రవి, దొమకొండ నర్సయ్య, రైతులు రవీంధర్‌రెడ్డి, జనార్ధన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, రజింత్, సుల్తాన్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# అమర జవానులకు కొవ్వొత్తులతో నివాళులు

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :

పుల్వామ ఉగ్రదాడిలో దేశ రక్షణ కోసం ప్రాణాలను విడిచిన అమర జవాన్లకు కొవ్వొత్తుల నివాళి ఘటించిన భారత్ సురక్ష సమితి నాయకులు. భారత చరిత్రలో ఒక అత్యంత విషాదకర రోజు ఈరోజు 14.2.2019లో ఉగ్రవాదులు ఆత్మాహుతి పేలుడు దాడి బస్సు పై జరిపి, పుల్వామా, కాశ్మీర్‌లోని 40 మంది మన సిఆర్‌పిఎఫ్ జవానులను హత్య చేశారు. దేశం మొత్తం ఈ చర్యకు వ్యతిరేకంగా ఏకం అయ్యిరోదించింది. కర్కశ దాడిలో బలిదానం అయిన అమర జవాన్లకు బరువెక్కిన గుండెలలో శోకసంముద్ర హృదయాలతో కన్నీటి శ్రద్ధాంజలి ఘటించం వారి యొక్క కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, వేముల పోచమల్లు, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, ఎండి ఖుర్షీద్, ఎండి శేమియుద్దీన్, బొండుకూరి



శ్రీనివాస్, సత్తిగౌడ్, కొక్కల ఆంజనేయులు, శిల గంగారాం, గాదాసు భూమయ్య, తునికి అంజన్న, శ్రీరాములు, సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

వసంత పంచమి పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండలం నాగంపేట జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం జరిగింది. రుద్ర పౌండేషన్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులచే అక్షరాభ్యాసం గావించారు. రుద్ర పౌండేషన్ వారు రూ. 100116లు, ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన వైద్యులు కొండ అంజనేయులు విగ్రహ షెడ్ నిమిత్తం రూ. 18వేలు అందచేశారు. ఽ ఎంపీటీసీ మెర్గు నాగభూషణం, రుద్ర పౌండేషన్ సభ్యులు విజయ్, తిరుమల్, సంజీవ్, భగవాన్, భరత్, లక్ష్మినారాయణ, మహిపాల్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రామాలయంలో ఎంపీ ప్రత్యేక పూజలు

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



ప్రజాహిత యాత్రలో భాగంగా బిజెపి జాతీయ కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అతి ప్రాచీనమైన ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయ పూజారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీకి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆలయానికి శటగోపం బహుకరణ

చొప్పదండి (ప్రభాతవార్త):



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వెండితో తయారు చేసిన శటగోపాన్ని బహుకరించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన నడిమెట్ల ప్రమీల రాజేశం దంపతులు జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి శటగోపం ఆలయ ప్రధానార్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లకు అందజేశారు. అనంతరం అర్చకులు వారి కుటుంబ సభ్యులకు అర్చన చేసి ఆశీర్వచనలను అందించారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, దామోదర్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం స్వార్ధ రాజకీయాలు మానుకోవాలి

### 35వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :



మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌పై బిఆర్ఎస్ కౌన్సిలర్లు 29 మంది అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించగా కలెక్టర్ సంతకాల నిరూపణ చేసుకొని కౌన్సిల్ సభ్యులకు అవిశ్వాసంపై 14వ తారీఖు 11 గంటలకు ప్రత్యేక సమావేశం ఉంటుంది అందరూ హాజరు కావాలని నోటీస్ ఇచ్చారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం బడుగు బలహీన వర్గాల ఆడబిడ్డకు అవకాశం ఇచ్చి, ఎంపికచేసి, ఎన్నిక చేయాలని జగిత్యాల పట్టణ ప్రజలందరి పక్షాన కోరుతున్నామని జయశ్రీ పేర్కొన్నారు.

# ఘనంగా వసంతి పంచమి వేడుకలు

మల్యాల, (ప్రభాత వార్త):

మల్యాల మండలంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూకపల్లి జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జరిపి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపారు.

-- సాయి శ్రీనివాస విద్యాలయంలో....

మల్యాలలోని సాయి శ్రీనివాస విద్యాలయంలో వసంత పంచమి వేడుకల సందర్భంగా పాఠశాలలో శ్రీ సరస్వతి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాల దయానంద్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ఐడి కార్డులు పంపిణీ

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలోని ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు బుధవారం ఐడి కార్డులు పంపిణీ చేశారు. తన సొంత డబ్బులతో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొందూరు గాంధీ చేతుల మీదుగా విద్యార్థులకు ఐడి కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, జిల్లా కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, నాయకులు రాజుగౌడ్, యేదుల్, ఎర్ర నర్సయ్య, గంగి స్వామి, అక్బరోద్దీన్‌తో పాటు పలువురు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

**- అధికారులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి**

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వచ్చే వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ అన్నారు. బుధవారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో మండల పంచాయతీ అధికారులు,ఏఈలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎండాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. పైప్‌లైన్ లీకేజిలు, మరమ్మత్తులు, అవసరమైన ఏర్పాట్లు నిర్వహించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు వచ్చే బుధవారం లోగా ఫోటోలు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సంతకాలంతో ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. నీటి సమస్య త్రాగునీటి సమస్యలు నివారించేందుకు అవసరమైతే హైరింగ్ చేయాలని సూచించారు. ఈనెల 25 లోగా వంద శాతం పన్ను వసూళ్లు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈవో గౌతమ్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్‌రావు, మిషన్ భగీరథ, ఈఈ శేఖర్, డిప్యూటీ సీఈవో రఘువరన్, పంచాయతీ రాజ్ ఈఈ రహమాన్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపిడివోలు, ఎంపివోలు, ఏఈలు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.శ్రీనివాసులు




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఎం.శ్రీనివాసులు బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎసిపి వెంకటేశ్వర్లు, సిఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా సిపిని కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల డిసిపి, ఎసిపిలతో సమీక్ష నిర్వహించి, రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.

# రామగుండంలో ఇక మాఫియాల ఆటకట్టు

**- గంజాయితోపాటు భూకబ్జాలు, అక్రమ దందాలు ఆపివేయాలి**

**- ర్యాగింగ్ లాంటి అనైతిక చర్యలను పూర్తిగా నిరోధిస్తాం**

**- ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సాధ్యం**

**- ఛార్జి తీసుకున్నాక విలేకరులతో మాట్లాడిన సిపి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి మాఫియా కార్యక్రమాలు జరగనీయకుండా అడ్డుకట్టలు వేసి సామాన్య ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని రామగుండం సిపి ఎం.శ్రీనివాసులు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు నియమితులైన ఐదవ సిపి ఎం.శ్రీనివాసులు బుధవారం ఉదయం కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను అంచెలంచెలుగా విద్యార్థి దశ నుంచి సాధించిన విదార్హతలు తాను ఇప్పటి వరకు ఉద్యోగ రీత్యా తాను నిర్వహించిన బాధ్యతలు వివరించారు.

**మాఫియాల ఆటలకు చెక్...** ఈ ప్రాంతంలో ఏవిధమైన అసాంఘిక చర్యలు జరగకుండా శక్తివంతంగా ఎదుర్కొంటామని ఆయన అన్నారు. అప్పుడే విలేకరుల ద్వారా సిపికి తెలిసిన గంజాయి లాంటి మాదక ద్రవ్యం అమ్మకాలపై సిపి తీవ్రంగా స్పందించారు. గంజాయి అమ్మకాలు, ఇటీవలనే జరిగిన ర్యాగింగ్ ఉధంతాన్ని కూడా ఆయన పూర్తిగా నిరోధిస్తానని, అందుకోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో జరుగుతున్న పిడిఎస్ రైస్ మాఫియా ఇంకా అనేక మాఫియాలు ఏదైనా చట్టబద్ధంగా జరిగే కార్యక్రమాలు లేదా ప్రభుత్వ అనుమతి పొందిన వ్యాపారాత్మక విషయాలు తప్ప అక్రమంగా జరిగే ఏ విధమైన వ్యాపారాలు అయినా తప్పకుండా అడ్డుకుంటామని ఆయన అన్నారు. ఇక ఈ ప్రాంతంలో భూదందాలను, అక్రమంగా భూ ఆక్రమణలు లాంటి ల్యాండ్ సెటిల్మెంట్ తదితర దందాలను నిలిపివేస్తామని, ఇందుకోసం ప్రజలు తమకు సహకరించాలని ప్రజలు వారి దృష్టిలో ఉన్న అసాంఘిక చర్యలను పోలీసులకు నిర్భయంగా సమాచారం ఇవ్వాలని, వారికి అన్ని రకాల సహకారం అందిస్తామని సిపి తెలిపారు. అనధికారికంగా నడుస్తున్న జూదం, పత్తాల ఆటలను నిరోధిస్తామని ఆయన తెలిపారు. అక్రమ ఇసుక బూడిద బొగ్గు రవాణాలను కంట్రోల్ చేస్తామని ఆయన తెలిపారు. అన్ని రకాల స్వేచ్ఛ ప్రజలకు అందిస్తామని సిపి ప్రకటించారు.




# జిల్లా పంచాయతీ అధికారిగా లత

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా ఆర్ఎఎస్‌పి లత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి పెద్దపల్లి జిల్లాకు ఆమె బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఆమె బాధ్యతలను స్వీకరించారు.



# బిఆర్ఎస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామానికి చెందిన ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ తన పుట్టిన రోజును పురస్కరించుకొని హైదరాబాద్ నందిననినగర్‌లో ఎమ్మెల్యే కెటిఆర్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బండి దేవేందర్ యాదవ్‌కు కెటిఆర్ స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు, బర్త్‌డే విషెస్ తెలిపిన కెటిఆర్‌కు దేవేందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ టెక్స్‌టైల్ పవర్లూమ్ ఛైర్మన్ గూడూరు ప్రవీణ్, మోతే మహేష్ యాదవ్, ఆత్మకూరి చంటి యాదవ్ తదితరులున్నారు.

# రామగుండం మెడికల్ కళాశాలలో జరిగిన ర్యాగింగ్ ఘటన దురదృష్టకరం

**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి మెడికల్ కాలేజీలో జరిగిన ర్యాగింగ్ దురదృష్టకరమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ర్యాగింగ్ కారణంగా గతంలో కొందరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాబట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేసి పటిష్టం చేయాలని అన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకై అప్రమత్తంగా ఉండాలి

**అతివేగం అజాగ్రత్తగా వల్లే ఎక్కువ శాతం ప్రమాదాలు**

**రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి**

**జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్నా చర్యల వల్ల గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిన రోడ్డు ప్రమాదాలు**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్‌లో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత నెల రోజులుగా జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లో పరిధిలో హెల్మెట్ ఆవశ్యకత, సీట్ బెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, డేంజరస్ డ్రైవింగ్, గూడ్స్ వెహికల్ క్యారింగ్ ప్యాసింజర్, సిగ్నల్ జంపింగ్ చేయడం, లెఫ్ట్ సైడ్ నుండి ఓవర్ టేక్ చేయడం వీటిపైన 110కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, బారి వాహనాలైన లారీ, ట్రాక్టర్, టిప్పర్ వంటి వాహనాలకు వెనుక వైపున రేడియం స్టిక్కర్ అంటించడం జరిగింది. ట్రాఫిక్ నియమాలపై 1000 పైగా విద్యార్థులకు అవగాహన నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో భాగంగా పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారిపై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్‌లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్‌గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, దాబాలో పనిచేసే వారికి, యూత్, విలెజెస్‌కి ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్న 44 బ్లాక్ స్పాట్స్‌నుపంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణపై దృష్టి సారిస్తున్నామని అన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందని కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంత వరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్‌లను ఇచ్చారు. అదే విధంగా ట్రాఫిక్ నియమాలకు సంబంధించిన పోస్టర్‌ను కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, డిఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం, ఎన్జీవో గన్‌శ్యామ్ ఓజా, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



